ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై	రూ
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్తమానాలేవన్ ఫేనెబిల్,

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121576

ఆంధ్రజ్యోతి
పవిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ శాంతిని పాఠకం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 • వెల : 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 184 | విజయవాడ, జనవరి 5, 1971 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

ఫిబ్రవరి 26న లోకసభకు మధ్యంతరం ఎన్నికలు ప్రారంభం



ఎన్నికల పర్వతారోహణ

ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తినా ప్రధాని సూచించిన ఎట్టి ప్రతిపాదనకు అంగీకరించరాదని తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం అల్టిమేటం యిచ్చింది—వార్త

మార్చి 4న ముగింపు: అనేకరాష్ట్రాలలో ఒకే రోజున పోలింగ్ సంపూర్తికి ఏర్పాట్లు

5వ తేదీన ఓట్ల లెక్కింపు : 8నాటికి అన్ని ఫలితాల ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 1న పోలింగ్

న్యూఢిల్లీ, జనవరి 4—

520 మంది సభ్యులు గల లోకసభకు మధ్యంతరం ఎన్నికలు ఫిబ్రవరి 26న ప్రారంభమై మార్చి నాల్గవ తేదీతో ముగుస్తాయి. అనేక రాష్ట్రాలలో పోలింగ్ ఒకే రోజులో (మార్చి నాల్గవ తేదీన) పూర్తి అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మార్చి ఒకటవ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఉత్తర ప్రదేశ్, బీహార్ లాంటి పెద్ద రాష్ట్రాలలో పోలింగ్ నాలుగు రోజులు జరుగుతుంది. మధ్యంతరం ఎన్నికలు మొదటి పోలింగ్ ఫిబ్రవరి 26, రెండవ పోలింగ్ ఫిబ్రవరి 28, మూడవ పోలింగ్ మార్చి రెండు, నాల్గవ తేదీలలో వుంటుంది.

ఓట్ల లెక్కింపు మార్చి అయిదవ తేదీన ప్రారంభమవుతుంది. మార్చి ఎనిమిదవ తేదీకి అన్ని ఫలితాలు ప్రకటించడ జరిగవచ్చు.

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ ఏర్పాటు చేసిన చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ల సమావేశంలో ఎన్నికల కార్యక్రమం పై ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశానికి హాజరైన 17 రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు 11 కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ఈ ఎన్నికల అధికారులు ఈ ఎన్నికల తేదీలకు పూర్తి అనుమతి తెలిపారని తెలియవచ్చింది.

నామినేషన్లకు గడువు

ఎన్నికల కమిషన్ రూపొందించిన కార్యాచరణ కార్యక్రమం ప్రకారం, నామినేషన్లు వేయడానికి ఆఖరి తేదీ ఫిబ్రవరి ఒకటవ, స్క్రూటినీ ఫిబ్రవరి రెండవ తేదీ. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఫిబ్రవరి నాల్గవ తేదీ.

ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికల తేదీల వివరాలను త్వరలోనే రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి సిఫారసు చేయవచ్చు.

లోకసభకు సభ్యులను ఎన్నుకొనవలసింది గా రాష్ట్రపతి జనవరి 25న గాని లేదా 27 నగాని ప్రకటన విడుదల చేస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తారు.

ఆ నోటిఫికేషన్ ఎన్నికల కమిషన్ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించుకుంటుంది.

ఎన్నికల కమిషన్ రెండు కార్యక్రమాలను ప్రధాన ఎన్నికల అధికారుల ముందు వుంచినదని తెలుస్తున్నది: (1) ఫిబ్రవరి 21న, 28 న పోలింగ్ ప్రారంభం కావాలి.

ఈ పథకం షెడ్యూల్‌ను అధికారులలో ఎక్కువమంది బలపరిచారు.

అధికారులకు కృతజ్ఞత

అందుకు ముందు చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ అధికారులు సుదీర్ఘంగా మాట్లాడుతూ, కొత్త ఓటర్ల జాబితాలను 1971 జనవరికల్లా పూర్తి చేయడంలో సహకరించినందుకు కృతజ్ఞత తెలిపారు.

క్రిమినల్ పార్లమెంట్ రద్దుఅయిన 20 రోజులలోనే ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు. అలాగే మన దేశంలో లోకసభ రద్దుఅయిన తరువాత కనీసం 41 రోజులలో ఎన్నికలు ఎందుకు నిర్వహించలేమన్న పరిశీలనకు క్రిమినల్ ఉదాహరణ తనను ప్రోత్సహించినదని శ్రీ సేన్ అన్నారు.

ఓటర్ల జాబితాలను జాగ్రత్తగా తయారు చేయాలని ఎన్నికల కమిషన్ 1969 జూలైలో ప్రధాన ఎన్నికల అధికారులను కోరింది. అందువల్ల గత డిసెంబరి 27 న లోకసభను రద్దుచేసిన తరువాత ఎక్కువకాలం వృథాకాకుండా ఎన్నికలు జరిపేందుకు కమిషన్‌కు ఈ డిసెంబర్ తోడ్పడింది.

ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించడం కోసం రిటర్నింగ్ ఆఫీసర్లపైన, ప్రిసైడింగ్ ఆఫీసర్లపైన ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు కొంతమంది రాజకీయ నాయకులనుండి తనకు అనేక ఫిర్యాదులు వచ్చాయని

(మిగతా 3 వ పేజీలో)

రాజ్యసభ నుంచి వచ్చినమంత్రులు

మధ్యంతరం ఎన్నికలలో పోటీ చేయరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4— రాజ్యసభ సభ్యులుగా వుండి కేంద్ర మంత్రులుగా వున్న వారెవరూ మధ్యంతరం ఎన్నికలలో లోకసభకు పోటీ చేయనవసరం వుండదని అధికారికంగా వీ డిక్కడ తెలియచ్చింది.

ఈ విషయం కాంగ్రెసు అధిష్టాన వర్గం నిర్ణయం తీసుకున్నట్లు వీళ్ళ నిస్తున్నారు

దీనివలన, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి మధ్యంతరం ఎన్నికలలో పోటీ చేయరని తెలుస్తున్నది.

ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తుకు బి. కె. డి. వైముఖ్యం

లోకసభ ఎన్నికలలో స్వతంత్రంగానే పోటీ చేయాలని జాతీయ కార్యవర్గం నిర్ణయం

అవసరమైతే చైర్మన్‌తో సంప్రతించి స్థానిక సర్దుబాట్లకు రాష్ట్ర శాఖలకు అనుమతి

న్యూఢిల్లీ, జనవరి 4—

లోకసభకు జరగనున్న మధ్యంతరం ఎన్నికలలో భారతీయ క్రాంతిదళ్ ఏ రాజకీయ పార్టీతోను ఎన్నికల ఒప్పందం గాని సర్దుబాట్లుగాని చేసుకొనబోదు. ఎన్నికలలో స్వతంత్రంగానే పోటీ చేయాలని జాతీయ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

అవసరమైతే పార్టీ చైర్మన్‌తో సంప్రతించినసర్దుబాట్లు చేసుకొనడానికిరాష్ట్ర శాఖలకు కార్యవర్గం అనుమతి ఇచ్చింది.

శ్రీ చరణ్‌సింగ్‌తో సోషలిస్టు పార్టీ నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 4—పాత కాంగ్రెసు, జనసంఘ్, ఎస్.ఎస్.పి లతో ఏర్పడిన ప్రజా అభివృద్ధి నిరోధక శక్తుల కూటం అని పిలవబడే బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, ఒంగ్లా కాంగ్రెసు నాయకులయిన శ్రీ అజయ్ ముఖర్జీ వర్ణించారు.

ఈ "దుష్ట సమ్మేళనా"ను ప్రజలు సమ్మె చేయాలని శ్రీ అజయ్ ముఖర్జీ విజ్ఞప్తి చేశారు.

"నామినేషన్ వేసేముందు విత్‌డ్రా చేసుకుంటే, పూర్తి డిపాజిట్ తిరిగి యిస్తారో లేదో కనుక్కుని మరీ పడేయండి!"

హిస్సార్ వద్ద ట్రక్కు బోల్తాపడి అయిదుగురు మృతి

40 మందికి గాయాలు

హిస్సార్, జనవరి 4—హిస్సార్‌కు 20 మైళ్ళ దూరంలోవున్న కలిరావన్ గ్రామంలో ఒక ట్రక్కు బోల్తాపడినందువల్ల అయిదుగురు మృతి చెందారు 40 మందికి గాయాలు తగిలాయి.

క్షతగాత్రులను హిస్సార్ ఆసుపత్రిలో చేర్చారు.

"అభివృద్ధి నిరోధక శక్తుల కూటం"

మూడు పార్టీల ప్రజాకూటంపై శ్రీ అజయ్‌ముఖర్జీ వ్యాఖ్య

కలకత్తా, జనవరి 1— పాత కాంగ్రెసు, జనసంఘ్, ఎస్. ఎస్. పి. లతో ఏర్పడిన ప్రజా అభివృద్ధి నిరోధక శక్తుల కూటం అని పిలవబడే బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, ఒంగ్లా కాంగ్రెసు నాయకులయిన శ్రీ అజయ్ ముఖర్జీ వర్ణించారు.

ఈ "దుష్ట సమ్మేళనా"ను ప్రజలు సమ్మె చేయాలని శ్రీ అజయ్ ముఖర్జీ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్నికల సర్దుబాట్లు

స్వతంత్ర పార్టీతో 8న పాతకాంగ్రెస్ చర్చలు

మూడుపక్షాలప్రంట్‌వల్ల రాష్ట్రంలోసర్దుబాట్లకు ఆటంకం లేదని శ్రీ జి.సి. కొండయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 4—

ఎన్నికల సర్దుబాట్ల విషయమై ప్రజాస్వామ్య పక్షాలమధ్య ఢిల్లీలో కుదిరిన ఒప్పందం వల్ల రాష్ట్రశాఖ స్వతంత్ర పార్టీతో సర్దుబాటుకు ఎటువంటి అంతరాయం వుండబోదని, తమ నాయకులు 8 వ తేదీన విజయవాడలో స్వతంత్రపార్టీ నాయకులతో చర్చలు జరపగలరని ఆంధ్రప్రదేశ్ పాత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య నేడిక్కడ చెప్పారు.

పాత కాంగ్రెసు, స్వతంత్ర జనసంఘం నాయకులు ఎనిమిదవ తేదీన విజయవాడలో సమావేశమై సీట్ల సర్దుబాట్లను గురించి చర్చించగలరని ఆయన అన్నారు.

ఈ మూడు పార్టీల అధ్యక్షుల జాతీయ రాష్ట్ర స్థాయిలో విజయవాడలో 16 17 తేదీలలో సిద్ధం చేయాలనుకు ఆయన అన్నారు.

డెల్టా ప్రాంతంలో రైతుల ఆందోళన

ఆహార వాణిజ్య సంస్థ మంత్రి డెల్టా ప్రాంతంలో రైతులకు తగు వ్యాయం చేకూరేటట్లు చేయడానికి ఆందోళన ప్రారంభించాలని పాత కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించినట్లు శ్రీ కొండయ్య చెప్పారు.

డెల్టా ప్రాంతంలో రైతులు నుంచి ఆహార వాణిజ్య సంస్థ ధాన్యం కొనగోలు చేయడం లేదని ఆయన అన్నారు.

ధాన్యం కొనగోలు చేసిన బోర్డు రైతులకు డబ్బు చెల్లించడంలో ఆలస్యం జరుగుతున్నదని ఆయన అన్నారు.

కొన్ని లక్షల ఎకరాలలో పెద్ద పంటలు దెబ్బతిన్నవని. దుర్భిక్ష పరిస్థితులవల్ల చిన్న తరహా రైతులు పరిస్థితులు ఆయన అన్నారు.

వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని కూడా శ్రీ కొండయ్య అన్నారు.

ఆంధ్ర జిల్లాలలో మెట్ట ప్రాంతాలలోను, రాయలసీమ జిల్లాలలోను క్షామ పరిస్థితులను గురించి కార్యవర్గం చర్చించినట్టు ఆయన అన్నారు.

ఆ ప్రాంతాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి వెంటనే సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని పాతకాంగ్రెసు కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

జనవరి 8 న స్వతంత్ర పార్టీ కార్యవర్గం సమావేశం

బొంబాయి, జనవరి 4 — మద్రాసులో జరుగనున్న సంస్థాగత పార్టీ జాతీయ కార్యవర్గం, కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశాలను లోకసభ్య ముందుగా జరపాలని నిర్ణయించినట్లు కేంద్ర కార్యాలయం వారు తెలిపారు.

లోగడ నిర్ణయం ప్రకారం జనవరి 12న కార్యవర్గం సమావేశం జరగాలి. కాని యిప్పుడది జనవరి 8 న, పార్లమెంటరీబోర్డు సమావేశం 9 న జరుగుతాయి.

తమిళనాడు అసెంబ్లీ రద్దు

ముఖ్యమంత్రి సిఫారసుపై గవర్నర్ ఉత్తర్వు

మద్రాస్, జనవరి 4 —

ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి సిఫారసు ననుసరించి రాష్ట్ర శాసనసభను తమిళనాడు గవర్నరు శ్రీ ఉజ్జల్ సింగ్ నేడు రద్దుచేశారు. ఇది రేపటినుంచి అమలులోకి వస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి గవర్నరును నేడు 11-15 గంటలకు రాజభవన్ వద్ద కలుసుకుని, జనవరి అయిదవ తేదీ నుంచి అమలులోకి వచ్చే విధంగా రాష్ట్ర శాసనసభను రద్దుచేయాలని సిఫారసు చేస్తూ మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని అందచేశారని నేడు రాజభవన్ నుంచి వెలువడిన ప్రకటనలో తెలియజేశారు. పూనలిలు తరహా కార్యక్రమాలను, సెక్యులర్ కార్యక్రమాలను అమలు జరపడానికి, బలహీనవర్గాలకు ప్రజలనుంచి కొత్త ఆదేశం పొందడానికి లోకసభతో పాటు రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరపాలని మంత్రివర్గం సిఫారసు చేసినట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తరువాత మంత్రివర్గం సిఫారసును గవర్నరు ఆమోదించారని, జనవరి 5 వ తేదీ నుంచి అమలులోకివచ్చే విధంగా అసెంబ్లీని రద్దుచేసూ గవర్నరు ఉత్తర్వు విడుదల అని ఆ ప్రకటనలో తెలియజేశారు.

లోకసభ మధ్యంతరం ఎన్నికలతోపాటు అసెంబ్లీకి కూడా మధ్యంతరం ఎన్నికలు జరిపే దృష్ట్యా ముఖ్యమంత్రి సలహా పై రద్దుఅయిన మొదటి అసెంబ్లీ ఇదే.

సభలో తమ పార్టీకి పూర్తి మెజారిటి ఉన్నప్పటికి, అసెంబ్లీని రద్దుచేయమని ముఖ్యమంత్రి గవర్నరుకు సలహా ఇచ్చారు.

తమ సోషలిస్టు తరహా, సెక్యులర్ కార్యక్రమాలకు, విధానాలకు ప్రజలనుంచి కొత్త ఆదేశం పొందడానికి తాను ఈ నిర్ణయం చేసినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వివరించారు.

కొంతమంది డి. ఎం. కె. పార్లమెంటు సభ్యులు రాష్ట్ర రాజకీయాలలోకి రావాలని కోరుతున్నారు. కొంతమంది పార్టీ శాసన సభ్యులు మధ్యంతరం ఎన్నికలకు సుముఖంగా ఉన్నారు.

పార్టీలోని మరి కొందరు అసెంబ్లీ ఎన్నికలను 1972 మంచి అనుకూల సమయమని భావించారు.

అసెంబ్లీని రద్దుచేసే సమస్యపై నిర్ణయంచేసే అధికారాన్ని నిన్న ఇక్కడ జరిగిన డి. ఎం. కె. సర్వసభ్య సమావేశం పార్టీ అధ్యక్షుడికి ప్రధాన కార్యదర్శికి ఇచ్చింది. రాష్ట్ర కౌన్సిల్‌లోని అత్యధిక మెజారిటీ సభ్యులు అసెంబ్లీ రద్దుకు సుముఖత వెలబడించినట్లు తెలుస్తున్నది

రాష్ట్ర మంత్రివర్గం నేటి ఉదయం కొద్ది విరామాలపై సమావేశమై, అసెంబ్లీని రద్దుచేయమని సిఫారసు చేయాలని నిర్ణయించింది.

245 మంది సభ్యులుగల రద్దుఅయిన అసెంబ్లీలో పార్టీల పరిస్థితి ఈ విధంగా వుంది.

స్పీకర్ మినహా డి ఎం కె 137. పాత కాంగ్రెసు-41, అధికార కాంగ్రెసు-8, స్వతంత్ర—11, మార్క్సిస్టులు-10 ఫార్వర్డ్ బ్లాక్-1, పి.ఎస్.పి.4 ముస్లిమ్‌లీగ్.2 కమ్యూనిస్టు.3.ఎస్.ఎస్ పి..1. రిపబ్లికన్.1 తమిళ అరసుకళగం.1 ఇండిపెండెంట్స్-బోలీలు.5, స్పీకర్.1

కమ్యూనిస్టులతో ఎన్నికల సర్దుబాట్లకు మహారాష్ట్రలో కొత్త కాంగ్రెసు నిరాకరణ

బొంబాయి, జనవరి 4—

మహారాష్ట్ర ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కమిటీ లోకసభ మధ్యంతరం ఎన్నికలలో సీట్ల సర్దుబాట్లు చేసికొనాలని మితవాద కమ్యూనిస్టు పార్టీ చేసిన ప్రతిపాదనను ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో వాంఛనీయం కాదని త్రోసిపుచ్చింది.

ఎన్నికల సర్దుబాట్ల గురించి చర్చలకు అంగీకరించాలని కోరుతూ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి మితవాద కమ్యూనిస్టు పార్టీ ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

కొన్ని ఇతర పక్షంతో ఎన్నికల సర్దుబాట్ల గురించి తాము రాయబారాలు జరుపుతున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీతో ఆ విషయమై చర్చలు జరపడం సాధ్యపడదని

(మిగతా 3 వ పేజీలో)

అఖిలాంధ్రప్రజానీకానికి.....
అనేకానేక వందనములు.....

నేనుమీకిలేఖ దివినుండివ్రాస్తున్నాను.
శ్రీకృష్ణుడు తానుగానన్నెదుర్కొనలేక,
కుట్రపన్ని ముచికుందునిచే చంపించిన
విషయం మీకు తెలియందికాదు.
కపటోపాయంతోనన్నుతనపాట్టను
పెట్టుకొన్న ఆమాయలమారి కృష్ణునిపట్టి
పల్లార్చివానిపచ్చినెత్తుటనాచిచ్చు చల్లార్చె
దనని నాతమ్ముడు మహోదరుడు ఆనాడు
భీకరప్రతిజ్ఞ చేశాడు. ఏంప్రయోజనం?
ఇంతవరకు చేసినప్రతిజ్ఞ చెల్లించిన
పాపాన పోలేదు. నేనిక్కడ ఆరనివగతో,
తీరనిపగతో అలమటిస్తూ క్షణమొక
యుగంగాగడుపుచున్నాను
ఇదిలావుండగా.....నాతమ్మునికి గూడా
నాకుపట్టిన గతే పట్టిందని ఇక్కడ
వదంతులు వ్యాపించాయి...అవి.....
ఎంతవరకు నిజమో తే 11-1-71 విడుదల
కానున్న కామెడీ చిత్రం
శ్రీకృష్ణవిజయము
చిత్రం చూస్తే మీకు
తెలుస్తుంది...తప్పక చూచి
వాస్తవం నాకు వ్రాస్తారని
ఆశిస్తున్నాను.....సెలవు

కాలయవనుడు

1971 జనవరి 5 మంగళవారం
శ్రీ సాధారణనామ సంవత్సరి పుష్య శు॥ నవమి
నవమి: రా॥ 8-01 ఆశ్విని: రా॥ 3-23
వర్జ్యం: రా॥ 11-31 మంది 1-03 వరకు

1971 జనవరి 6 బుధవారం
శ్రీ సాధారణనామ సంవత్సరి పుష్య శు॥ దశమి
దశమి: పా॥ 6-53 భరణి: రా॥ 2-57
వర్జ్యం: సా॥ 11-49 మంది 2-23 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ప్రజాస్వామిక పక్షాల ఫ్రంట్

ఇటీవల కొంతకాలంగా పత్రికలలో వాదోపవాదాలకు గురైన మూడు ప్రజాస్వామిక పక్షాల ఫ్రంట్ ఎట్టకేలకు అవతరించింది. కాని, ఇలాంటి ఫ్రంట్ అవతరణ జరగాలని మొదటినుంచి వాదిస్తున్న స్వతంత్రపార్టీ ఈ ఫ్రంట్‌లో లేకపోవడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది. కాగా, స్వతంత్రపార్టీ కంటె ముందు ఈ ఫ్రంట్‌లో సంయుక్త సోషలిస్టుపార్టీ చేరడం ఆశ్చర్యకరమే.

పాతకాంగ్రెసు, జనసంఘం కేవలం ఎన్నికల సర్దుబాట్లకే అంగీకరించినవని, కేవలం ఎన్నికల సర్దుబాట్ల కోసమేకాక, కనీసపు కార్యక్రమం ప్రాతిపదికగా ఒక "ఎలయన్స్" ఏర్పడాలని తాము కోరుతున్నామని, ఇతర పక్షాలతో ఈ ప్రాతిపదికపై మాత్రమే సంప్రతింపులు జరపడానికి తనకు అధికారం వున్నదని, అందువల్ల తాను ఈ విషయాన్ని జనవరి 13 వ తేదీన మద్రాసులో జరిగే తమ జాతీయ కార్యవర్గసమావేశంలో వివేదించగలనని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ మసాని వివరించారు.

ఎన్నికలలో ఏ ఒప్పందానికైనా "సర్దుబాట్లు" అనేవి కీలకప్రాయమైనవి. కొన్ని నియోజకవర్గాలలో తాము ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించడానికి అవకాశం కలదని రెండు, లేదా మూడు పార్టీలు అంగీకరించడమే ఏ ఎన్నికల ఒప్పందానికైనా ప్రాతిపదిక. ముందుగా ఎన్నికలసర్దుబాట్లు జరగనిదే ఏ ఒప్పందమైనా సాధ్యంకాదు గదా!

ఈ దృష్టితో చూచినప్పుడు పాతకాంగ్రెసు, జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీలు వచ్చే ఎన్నికలలో పరస్పరం సర్దుబాట్లు చేసుకొనడానికి, ఫ్రంట్‌గా ఏర్పడడానికి అంగీకరించడం విశేషమే.

కాగా, తాము ప్రజాస్వామిక పక్షాల కూటం అవతరణను కోరుతున్నామంటే, కేవలం ఎన్నికల సర్దుబాట్లను వాంఛించడం లేదన్న కారణాన ఈ ఫ్రంట్‌లో స్వతంత్రపార్టీ చేరకపోవడం భావ్యంగా లేదు. ఈ ఫ్రంట్‌లోని పార్టీలు సమైక్యంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి నిర్ణయించుకున్నట్టు పాతకాంగ్రెసు నాయకులు చేస్తున్న ప్రకటనలవల్ల స్పష్టమౌతున్నది. వారు దాన్ని ఒక "ఫ్రంట్" (సంఘటన)గా కూడా పేర్కొన్నారు. అయినప్పుడు, కేవలం మాటల పట్టింపువల్ల ఈ క్లిష్ట సమయంలో ప్రజాస్వామికపక్షాలమధ్య చీలికలు వాంఛనీయంకాదు.

ఈ ఐక్య సంఘటనలోని భాగస్వామ్య పక్షాలకు విశ్వాసంవున్న ప్రజాస్వామ్య పరిరక్షణ, నిరంకుశత్వ ప్రతిఘటన లక్ష్యంపట్ల స్వతంత్రపార్టీకి కూడా సంపూర్ణమైన విశ్వాసం వున్నది. కాబట్టి, జనవరి 13 వ తేదీన మద్రాసులో సమావేశమయ్యే స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గం ఈ స్వల్పమైన తేడాలను పటించుకోకుండా ప్రజాస్వామిక పక్షాల సంఘటనలో చేరడానికి అంగీకరించగలదని ఆశించవచ్చు.

ఈ ఫ్రంట్‌లో ఎస్. ఎస్. పి. కూడా చేరినందున, దానికి మరింతగా ఎటిష్ఠత కలుగుతున్నది. ప్రజాస్వామ్యం, సోషలిజాల పేరిట అధికారపక్షం ప్రాంతీయ, మతతత్వ, నిరంకుశత్వ శక్తులతో పొత్తుపెట్టుకొనడంవల్ల నిజమైన ప్రజాస్వామ్యానికి ఎలా ప్రమాదం ఏర్పడిందో ఈ ప్రతిపక్షాలు గుర్తించినందువల్లనే సంయుక్త సోషలిస్టుపార్టీతో సహా అవి ఫ్రంటులో చేరాయి.

అధికారపక్షానికి సరైన ప్రతిపక్షం ఏర్పడకపోవడం నేటి మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పీడిస్తున్న రుగ్మత అని చాలా కాలంగా భావిస్తున్నాము. ఈ ప్రజాస్వామిక పక్షాలసంఘటన ఈ లోటును తీర్చగలదని ఆశించవచ్చు.

సమాజం అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగం

మార్పుకు అవకాశం వుండాలని కామన్వెల్త్ న్యాయమూర్తుల సమావేశంలో శ్రీ గిరి సూచన

న్యూఢిల్లీ, జనవరి 4 —

వర్ధమాన సమాజం సరికొత్త అవసరాలను తీర్చడానికి వీలుగా రాజ్యాంగ సూత్రాలు మారవలసి వున్నదని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి సూచించారు.

కామన్వెల్త్ ప్రధాన న్యాయమూర్తుల మూడవ సమావేశాన్ని ప్రారంభిస్తూ రాజ్యాంగం, మార్పులకు వీలులేని చట్రంగా మిగిలిపోరాదని ఆయన అన్నారు.

న్యాయమూర్తులు తీర్పులు ఇచ్చే సందర్భంలో పాంకేతిక సంబంధమైన అంశాలకు అతిగా కట్టుబడి వుండరాదని శ్రీ గిరి అన్నారు.

న్యాయ సంబంధమైన సమస్యలను సరిపడ్కరించే సందర్భంలో ప్రజల మనస్తత్వాలను ఎక్కువగా పేరించి సమస్యలను సమాజానికి పరిణామ న్యాయం సమకూర్చగల విధానాలు దృష్టిలో వుంచుకొని వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.

న్యాయ వ్యవస్థలో ఇటువంటి పరిణామానికి అవకాశం లేనప్పుడు వ్యవస్థలోని అట్టి అసమర్థతను తొలగించడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు.

కేసుల పరిష్కారంలో జరుగుతున్న జాప్యం న్యాయ వ్యవస్థలో ఒక లోపంగా వున్నదని, ఇది ప్రజలను ఇబ్బందిపెడుతున్నదని ఆయన అన్నారు. న్యాయ వ్యవహారాల సందర్భంగా ఖర్చులు ఎక్కువగా వుండడం కూడా ఒక లోపమేనని, దానివల్ల పామరులకు న్యాయస్థానాలకు వెళ్ళడం కష్టమవుతున్నదని రాష్ట్రపతి అన్నారు.

మొత్తం సమాజం శ్రేయస్సు కోసమే న్యాయ వ్యవస్థ అన్న విషయం గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

పౌరులకు రాజకీయ, ఆర్థిక, రాజకీయ న్యాయంచేకూర్చడానికిగల అవకాశాలన్నిటినీ తమ తీర్పులద్వారా వినియోగించుకొనడం, నిర్లిప్తతతోను, క్రమశిక్షణతోను వ్యవహరించవలసిన అవసరం వున్నదని ఆయన అన్నారు.

ఇందిరా గాంధి దక్షిణాది పర్యటన

జనవరి 18 న తమిళనాడు, కేరళలో ఎన్నికల ప్రచారం

కొయంబత్తూరు, జనవరి 4 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జనవరి 18 వ తేదీన కేరళ, తమిళనాడులో అధికార కాంగ్రెసు ఎన్నికల ప్రచారోద్యమానికి ప్రారంభోత్సవం చేస్తారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం విన్న ఇక్కడ మాట్లాడుతూ, జనవరి 18 వ తేదీన ఎర్నాకులం తిరువేంద్రం, మదురై, కోయంబత్తూరు బహిరంగ సభలలో ప్రధాని ఉపన్యసిస్తారని చెప్పారు.

కోయంబత్తూరులో ఆరోజు రాత్రి మహాకవి వినపడిన పిమ్మట మదనాపు ఉపయం విమానంలో బయలుదేరి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిపోయి, బహిరంగ సభలో ప్రసంగించి, అదే రోజు సాయంత్రానికి తిరిగి మద్రాసు చేరుకుంటారు.

జనవరి 19వ తేదీ సాయంత్రం మద్రాసు బహిరంగసభలో ప్రసంగించిన తర్వాత ప్రధాని జనవరి 20వ తేదీన అక్కడ నుంచి విశాఖపట్నం వెళతారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికలకు ముందు ఏప్రిల్‌లో మరొకసారి దక్షిణ రాష్ట్రాలలో పర్యటన జరిపగలరని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పార్టీ ఎన్నికల ప్రణాళిక జనవరి ఆరవ తేదీన వెలువడుతుందని ఆయన అన్నారు.

తమిళనాడులో డి. ఎం. కె. తో సంప్రతింపులు జరిపిన తర్వాతే రాష్ట్రాన్ని అయిదు రోజులలో సం॥ కొత్త కాంగ్రెసు పోటీచేసే పార్లమెంటు సీట్ల సంఖ్యను నిర్ణయించగలమని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

తాము పార్లమెంటుకు తమిళనాడు నుంచి మాత్రమే పోటీచేయగలమని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

మైసూరులో పి. ఎస్. పి. నుంచి రాజీనామాలు

ప్రధానితో శ్రీ గోరే చర్చించవచ్చునట

పూనా, జనవరి 4 — ప్రజా సోషలిస్టు పార్టీ మైసూరు రాష్ట్రశాఖనుంచి ఇటీవల పెద్దఎత్తున ఒప్పందాలు చీలిపోయి, కొత్త కాంగ్రెసులో చేరడానికి దారితీసిన పరిస్థితులు గురించి పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. గోరే ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నప్పుడు చర్చించవచ్చునని నిన్న ఇక్కడ విలేకరులతో తెలియచేసినట్టు తెలియవచ్చింది.

పార్టీ నుంచి చీలిపోయిన వారిలో ఒక్కరికికూడా కొత్త కాంగ్రెసు టికెట్లు ఇవ్వరాదని శ్రీ గోరే ప్రధానిని కోరవచ్చునని తాను భావిస్తున్నాడు.

మద్రాసు జనవరి 4 — రానున్న మధ్యంతరం ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థులుగల పార్టీలతో ఎన్నికల పరుపాటు చేసుకొనడానికి సంప్రతింపులు జరిపే విషయం తమిళనాడు ముస్లిం లీగ్ ఎడిగడు పట్టుకు గల పార్లమెంటరీ బోర్డును రద్దుచేసింది.

24 పరగణాలు జిల్లాలో సంపూర్ణ

ఒకరినిమృతి: ముగురికి గాయాలు

న్యూఢిల్లీ, జనవరి 4 — 24 పరగణాల జిల్లాలోని ఒక జూట్ మిల్లు ముందు రెండు వర్గాలకు మధ్య జరిగిన సంఘర్షణలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఒకడు అసువోగా, మరి ముగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఇరాక్ ఉపయోగ జరిగిన ఈ సంఘర్షణలో తమ పార్టీ వారు ముగ్గురు మరణించినట్టు మార్క్సిస్టు లీడర్ యూనియన్ నాయకుడు శ్రీ బిరేన్ ఘోష్ చెప్పారు.

మిల్లు గేటు వద్ద పికెటింగ్ చేస్తున్న కొంతమందిని మిల్లులోని "గూండాలు" లోపలికి లాగి హత్యచేసినట్టు చెప్పారు.

అయితే ఈ సంఘర్షణలో రెండువర్గాల వారు రాళ్ళను ఉపయోగించినట్టు పోలీసులు వెల్లడించారు.

విదేశాంగ విధానంపై ఫ్రంట్ పార్టీల మధ్య విభేదాలు

మంత్రివర్గం పనికి అంతరాయం కాబోవని శ్రీ మురార్జీ ప్రకటన

అహ్మదాబాద్, జనవరి 4. విదేశాంగ విధానంపై తమ పార్టీకి, తమ పొత్తుతో ఎన్నికల ఒప్పందంచేసుకొన్న ఇతర పార్టీలకు మధ్యగల విభేదాలు కేంద్రంలో మిశ్రమ మంత్రివర్గం నాపాగా పనిచేయడానికి అడ్డంకంకాబోవని శ్రీ మురార్జీ దేశాయ్ పత్రికలకు చెప్పారు.

బొంబాయి ఇయలు దేశడానికి ముందు అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఎన్నికల వారితో మాట్లాడుతూ స్వతంత్ర పార్టీ కోరుతున్నట్లు ఇండియా, పాకిస్తాన్‌ల సమస్యా పరిష్కారాలు తమ పార్టీ అభిలషించడంలేదని ఆయన అన్నారు.

ఈ సమస్యా ప్రతిపాదనను ఇండియా కాని, పాకిస్తాన్ కాని అంగీకరించబోవని ఆయన చెప్పారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ, జనసంఘం, పాత కాంగ్రెసు విధానాలకు మధ్యగల విభేదాలను గురించి ప్రస్తావించగా, ఇందిరా గాంధిని అధికారంనుంచి తొలగించడం తమందరి సమష్టి లక్ష్యమని ఆయన అన్నారు, ఇతర స్వల్ప విభేదాలను చర్చలద్వారా పరిష్కరించుకొనవచ్చునని ఆయన అన్నారు.

కొత్తకాంగ్రెసు అధికారంలోకి రాకుండా నిరోధించడానికి ఎన్ని పార్టీలు ప్రయత్నించినా తాను హర్షించగలనని శ్రీ దేశాయి స్పష్టంచేశారు.

షిమోగా జనవరి 4 — లోకసభ మధ్యంతరం ఎన్నికలలో షిమోగా నియోజకవర్గంలో పోటీ చేయడానికి మైసూర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కడిదిన మంజప్ప పేరున అధికార కాంగ్రెసు జిల్లా అడ్హాక్ కమిటీ విన్న ఏకగ్రీవంగా నిర్ణయించింది

ఒరిస్సా మంత్రివర్గం సమావేశం

జనవరి 11 వ తేదీకి వాయిదా

భువనేశ్వర్, జనవరి 4 — ఒరిస్సా మంత్రివర్గ సమావేశం జనవరి 11 వ తేదీన ఏర్పాటుచేశారు.

జనవరి ఆరవ తేదీన సమావేశం ఏర్పాటు చేయాలనుకున్నప్పటికి ప్రయత్నాలు జరుగుతున్నందు వల్ల తాత్కాలికంగా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ప్రతిపాదించిన ఒకరు అన్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ బిజోయ్ మోహన్ ప్రధాన కార్యదర్శి మేరకు మంత్రివర్గ సమావేశం జనవరి 11 వ తేదీకి వాయిదా వేయవలసిన్నట్టు ముఖ్యమంత్రి విలేకరులకు అయన చెప్పారు.

ఒరిస్సాలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం

వివిధ పక్షాల నాయకుల చర్చలు

భువనేశ్వర్, జనవరి 4 — స్వతంత్రపార్టీ నాయకత్వంగల మిశ్రమ ప్రభుత్వం మంచి జనకాంగ్రెసు ఉపసంహరించుకొన్నపక్షంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు గల అవకాశాలను గురించి ఒరిస్సాలోని వివిధ రాజకీయ పక్షాలు నిన్న చర్చించాయి.

పి. యస్. పి లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ రవీంద్ర మోహన్ ఈ సమస్యను గురించి పార్టీ నాయకులతో చర్చించాడు.

అయిన అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షమైన ఉత్కళ కాంగ్రెసు నాయకుడు శ్రీ గంగాధర్ మహాపాత్రలతో కూడా చర్చలు జరిపారు.

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు గల అవకాశాలను గురించి వ్యాఖ్యానించడానికి శ్రీ మహాపాత్ర విలేకరులకు చెప్పారు.

జన కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వం మంచి ఉపసంహరించుకొన్న పక్షంలో లోకసభ ఎన్నికలలో ఆ పార్టీతో ఎన్నికల సర్దుబాట్లుచేసుకొనడానికి యత్నించగలమని అయన అన్నారు.

మధ్య అసియాలో శాంతి సంస్థాపనకు జరుగుతున్న ప్రయత్నాల పరిణామాలపై పాకిస్తాన్ రాజ్యాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన మొదలైపోగా ఎరి కీలపక్క వచ్చినట్లు లండన్ నుంచి వెలువడే "వంద్ కెలిగ్రాఫ్" పత్రిక వెల్లడించింది.

"కొత్త కాంగ్రెసును సమష్టి శక్తితో ఎదిరించాలి"

అహ్మదాబాద్‌లో మురార్జీదేశాయి విజ్ఞప్తి

అహ్మదాబాద్, జనవరి 4 —

మధ్యంతర ఎన్నికలలో అధికార కాంగ్రెస్ ముస్లిం లీగ్, అకాలీదళ్, డి. ఎం. కె. ల సంఘటిత శక్తిని ఎదిరించి పోరాడడంలో పాత కాంగ్రెసు ఒంటరిగా నిలచి విజయం సాధించలేదని, ప్రజాస్వామ్య పక్షంలో చేతులు కలపాలని ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

దేశం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, ప్రజాస్వామ్య రక్షణకు అన్ని ప్రజాస్వామ్యపక్షాలు సమైక్యకృషి అవసరమని గుర్తించిన ప్రతివారు ఇతర పాలకులతో ఎన్నికల సర్దుబాట్లకు ప్రతిపక్ష కాంగ్రెసు చేసిన విజ్ఞప్తిని అభినందించి తీరవలసిన అయన అన్నారు.

దేశం మొత్తం శ్రేయస్సుదృష్ట్యా ఎన్నికల సర్దుబాట్లకు అనుకూలంగా చూపుతున్న ఇతర రాష్ట్రాలు మన అనుసరణను అవసరం గురించి గుజరాత్ నాయకులు కూడా నిర్ణయించాలని అయన నొక్కి చెప్పారు.

ఇక్కడ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఒకవేళ గుజరాత్ ప్రతిపక్ష కాంగ్రెసు ఒంటరిగానే పోరాడి గెలిచి వస్తుటకే, శ్రీమతి ఇందిరా గాంధి అధికారంలో నిలిచినట్లే, అమెకు తన సంతకాలసేందేనని అయన అన్నారు.

ఎన్నికల పరుపాట్లకు నిదర్శనమన్నట్టే, ప్రతిపక్ష కాంగ్రెసు తన ప్రాథమిక విధ్వంసాలను విడిచిపెడితేనే కనీస కార్యక్రమం ప్రాతిపదికపైనే ఎన్నికల సర్దుబాట్లు జరగగలవని అయన చెప్పారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభం

ఆ సమావేశంలో ప్రసంగించడంద్వారా శ్రీ మురార్జీదేశాయ్ గుజరాత్‌లో తమ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాడు. దేశాన్ని కమ్యూనిజం, మతతత్వమంటి కాపాడడంకొరకు సమైక్య కృషి చేయాలని అయన పిలుపునిచ్చారు.

సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి, పి.పి.సి. అధ్యక్షులు శ్రీ బజాభాయ్ షా కూడా ప్రసంగించారు. అధికార కాంగ్రెసుకు ఒక్కటి స్థానంకూడా దక్కకుండా చేయాలని వారు సూచించారు.

అధ్యర్థుల జాబితా సమస్య

ఎన్నికలలో పోటీచేసే పాత కాంగ్రెసు అభ్యర్థుల జాబితా ఖరారుచేసే అధికారాన్ని ప్రతిపక్ష కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి, పి.పి.సి. అధ్యక్షులు శ్రీ బజాభాయ్ షా లకు అప్పగించింది.

విన్న ఇక్కడ అయిదు గంటలపాటు జరిగిన సమావేశంలో వివిధ నాయకులతో సంప్రతింపులు జరిపింది.

జనవరి 11 వ తేదీనాటికి తుది జాబితా ఖరారు చేయాలనని కార్యదర్శి శ్రీ బ్రహ్మ భట్టాచార్య చెప్పారు.

జనవరి మూడవ వారంలో ప్రధాని పర్యటన

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జనవరి మూడవ వారంలో గుజరాత్‌లో పర్యటించగలరని ఇక్కడి కొత్త కాంగ్రెసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

పనుల కార్యక్రమాన్ని రేపు ప్రకటించవచ్చునని తెలుస్తున్నది.

ఫ్రంట్ ఏర్పాటులో తొలి క్షణం పరిణామాలు

న్యూఢిల్లీ, జనవరి 4 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంగల కొత్త కాంగ్రెసును ఓడించడానికి స్వతంత్ర, పాత కాంగ్రెసు, జనసంఘం, ఎస్. ఎస్. పి. పి. బి. డి ఎంబి పార్టీలతో విస్తృత ప్రాతిపదికపై ఏర్పడిగల దని భావించిన ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్ నిన్నటి అర్థరాత్రి ఆకస్మిక పరిణామాల వల్ల స్వతంత్ర పార్టీ లేకుండానే పాత కాంగ్రెసు, జనసంఘం, ఎస్. ఎస్. పి. లతో అవతరించింది.

నిన్న ఇక్కడకు వచ్చిన ఎస్. ఎస్. పి నాయకులు దాదాపు మూడు గంటలపాటు ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు శ్రీ వీరేంద్ర పాటిల్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా తర్చించి అరిపారు.

శ్రీ కడిదిలింగప్ప గృహంలో జరుగుతున్న ఈ సమావేశంలో అ తరువాత చేరిన శ్రీ ఎం. ఆర్. మసాని సమావేశం మధ్యలోనే వెళ్ళిపోయారు.

స్వతంత్ర ప్రకటన చేస్తూనే అధ్యక్షుడు వున్న పత్రికలవారు ప్రశ్నించగా "మా ఇంటికి రండి" అని ఆయన జవాబు చెప్పారు.

శ్రీ మసాని వెళ్ళిపోగానే శ్రీ వీరేంద్రపాటిల్ వెనుదిరిగి వచ్చారు. ఆయన చాలా అలసినట్టుగా వున్నారు. అదేకాలం కొంచెం మసాని మద్రాసు వెడుతున్నందువల్ల తమ చర్చలు పూర్తికాలేదని శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పారు

స్వతంత్ర పార్టీ జాతీయ కార్యవర్గం 13 వ తేదీన సమావేశం కావున్నప్పటికి కాంగ్రెసు ఫ్రంట్ ఏర్పాటుపై గురించి వారం రోజులలో, ప్రాధాన్యతనిస్తే రెండు రోజులలో ప్రకటన చేయగలమని శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పారు.

ఎస్. ఎస్. పి నాయకులతో మీరు తర్చలు తిరిగి ప్రారంభించామన్నారా అని ప్రశ్నించగా, "మమ్మల్ని ప్రశాంతంగావుండనివ్వండి" అని శ్రీ వీరేంద్రపాటిల్ అర్థించాడు.

అప్పుడు జనసంఘ నాయకుడు శ్రీ దాశీ పాయ్ బయటకు వచ్చి అప్పటి వరకు జరిగిన చర్చలను వివరించాడు.

కొరికివస్తున్న చలిలో గిజగిజ వణుకుతూ శ్రీ మసాని ఇంటికి బయలుదేరితే పత్రికలవారిని "మీరు తిరిగి రండి" అని పాత కాంగ్రెసు నాయకులలో ఒకరు కోరారు.

శ్రీ మసాని ఏ విధమైన ప్రకటనతో సిద్ధంగా వున్నారు. అయిన ప్రశ్నకు శ్రీ దహ్యాభాయ్ పటేల్ కూడా వున్నారు.

శ్రీ మసాని వెనుతుండగా శ్రీ దాశీ పాయ్ పొరపాటుచేసినట్లు ఎవరో చెప్పారు. ఆ తరువాత శ్రీ మసాని పత్రికలవారితో మాట్లాడుతూ తాను శ్రీ దాశీ పాయ్‌తో జరిపిన చర్చలలో విశేషం లేదని అన్నారు

ఆ తరువాత పత్రికలవారు తిరిగి శ్రీ వీరేంద్రపాటిల్ ఇంటికి వెళ్ళినప్పుడు నాయకులు అల్లరంగా ఇషాగోష్ఠిగా మాట్లాడుకొంటున్నారు

శ్రీ మసాని ప్రకటన ఉదయ వలసిందిగా ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ డి. మిశ్రా పత్రికలవారిని కోరారు.

ఆ ప్రకటన జరిపినందుకాత "వద్దవాలిదు. మనం మాందుకుపోదాం" అని శ్రీ మిశ్రా, మరి కొంతమంది వ్యాఖ్యానించారు.

అతరువాత మూడుపాలు లవయిన్ ప్రకటనను శ్రీ దాశీ పాయ్ చదివారు

"ఇది అసంపూర్తి ఫ్రంట్" అని కొంతమంది విలేకరులు వ్యాఖ్యానించారు.

అసెంబ్లీ రద్దు అయిన తరువాత కూడా ప్రభుత్వం కొనసాగింపు

శ్రీ కరుణానిధి వెల్లడి

మద్రాస్, జనవరి 4 — అసెంబ్లీ రద్దు అయిన తరువాత కూడా తమ మంత్రివర్గం అధికారం ప్రభుత్వం కూడ కొనసాగుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న వెల్లడించారు. పాత్రికేయులతో సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడే సందర్భంలో ఒక ప్రశ్నకు జవాబుగా అయిన ఈ విషయం చెప్పారు.

తాను మంత్రివర్గ సమావేశంలో ఉన్న ఎన్నికలకుముందు మధ్యంతర ఎన్నికలతోపాటు జరపాలని జనరల్ కౌన్సిల్ సమావేశంలో సూచించారని తెలుస్తున్నది

అధికార కాంగ్రెస్‌చే పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు

పార్టీ అభ్యర్థులను నిర్ణయించే నిమిత్తం అధికార కాంగ్రెస్ తమిళనాడు రాష్ట్ర పార్లమెంటరీ బోర్డును నిర్ణయించింది. ఈ బోర్డులో శ్రీ పి. సుబ్రహ్మణ్యం, శ్రీ స్వామినాథన్, శ్రీ రత్నవేలుపిళ్ళ సభ్యులుగా వుంటారు.

కేరళ కొత్త కాంగ్రెసు, కమ్యూనిస్టు ఫ్రంట్ మధ్య అవగాహన

ఎట్టి తాగానికైనా ఆర్. ఎస్. పి. సిద్ధమట్ట

పాలక్కాడ్, జనవరి 4 — పార్లమెంటుకు జరిగే మధ్యంతరం ఎన్నికలలో అధికార కాంగ్రెసుకు కమ్యూనిస్టుపాలు నాయకత్వంలోని ఐక్యసంఘటనకు మధ్య పొత్తుకాని, అవగాహనకాని జరిగిందన్న వార్త వ్యాప్తిని కేరళ ఆర్. ఎస్. పి పార్టీకి చెందిన రెవిన్యూమంత్రి శ్రీ బేబీజాన్ నిన్న వ్యక్తం చేశారు.

అలా జరిగితే హర్షణీయం, పొత్తుకాని ఏర్పడడానికి ఆర్. ఎస్. పి. ప్రయోజకమైన త్యాగం చేయడానికి సిద్ధంగా వున్నదని అయన విలేకరులతో చెప్పారు

తమిళనాడు స్వతంత్రపార్టీ అభ్యర్థులు

నిర్ణయాధికారం రాష్ట్రశాఖ కార్యదర్శికి అప్పగింత

మద్రాసు, జనవరి 4 — తమిళనాడులో లోకసభ ఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థులను నిర్ణయించే అధికారాన్ని రాష్ట్ర పార్టీ మధ్యంతరపార్టీ పార్టీ కార్యదర్శి శ్రీ మారిస్వామికి అప్పగించింది.

శ్రీ కామరాజ్‌తో సన్నిహితంగా వుంటూ, పాత కాంగ్రెసు సహకారంతో పనిచేయవలసిందిగా పార్టీ శ్రీ మారిస్వామికి సూచించింది.

నిన్న పాయింట్కం పార్టీ విజయావకాశాల గురించి రెండు గంటలపాటు చర్చించిన పార్లమెంటరీబోర్డు తిరిగి జనవరి 11 వ తేదీన మరొకసారి సమావేశం కావాలని నిర్ణయించింది.

ఇతర పార్టీలకోసం కొన్ని స్థానాల త్యాగం—శ్రీ కామరాజ్

పాత కాంగ్రెసు రాష్ట్రంలో ఎన్ని స్థానాలకు పోటీ చేయాలనేది తుదిరూపం దాల్చేసే బాధ్యత శ్రీ కామరాజ్‌పై వున్నది. ఇతర ప్రజాస్వామ్య పార్టీలతో అవగాహనగా కొన్ని స్థానాలను వదిలివేయవలసి వస్తుందని శ్రీ కామరాజ్ పార్టీ జిల్లా నాయకులకు చెప్పినట్టు తెలుస్తున్నది. ఈ సందర్భంగా అయిన కొన్ని నియోజకవర్గాల పేర్లుకూడా చెప్పినట్టు తెలుస్తున్నది.

సిబ్బంది సంక్షేమంపట్ల యజమానుల శ్రద్ధ

పారిశ్రామికులకు ఉపరాష్ట్రపతి విజ్ఞప్తి

బెంగళూరు, జనవరి 4 — దేశంలో పట్టుకుల అంగీకరించిన యాజమాన్యం ఉద్యోగ ఎర్పాటులలో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం, సంతోషం విషయంలో పాటుపడాలని ఉప రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి పారిశ్రామికులను కోరారు

పట్టును పెట్టుబడిగా పెట్టినవారికి తమ పరిశ్రమలవల్ల వచ్చే లాభాన్ని ఆశించినంత పాత్రమే అయితే వుండవని అయిన పేర్కొన్నారు

ఇక్కడకు 12 కిలోమీటర్ల దూరంలోవున్న దేవనహళ్ళి వద్ద కార్పొరేషన్ లోకల్ డ్రాఫ్ట్ స్పిన్నింగ్ మిల్లింగ్ ప్లాంటును ప్రారంభిస్తూ అయిన అలా అన్నారు.

అప్పుడు జనసంఘ నాయకుడు శ్రీ దాశీ పాయ్ బయటకు వచ్చి అప్పటి వరకు జరిగిన ఎన్నికలను వివరించారు.

కొరికివస్తున్న చలిలో గిజగిజ వణుకుతూ శ్రీ మసాని ఇంటికి బయలుదేరితే పత్రికలవారిని "మీరు తిరిగి రండి అని పాత కాంగ్రెసు నాయకులలో ఒకరు కోరారు.

శ్రీ మసాని ఏ విధమైన ప్రకటనతో సిద్ధంగా వున్నారు. అయిన ప్రశ్నకు శ్రీ దహ్యాభాయ్ పటేల్ కూడా వున్నారు.

శ్రీ మసాని వెనుతుండగా శ్రీ దాశీ పాయ్ పొరపాటుచేసినట్లు ఎవరో చెప్పారు. ఆ తరువాత శ్రీ మసాని పత్రికలవారితో మాట్లాడుతూ తాను శ్రీ దాశీ పాయ్‌తో జరిపిన చర్చలలో విశేషం లేదని అన్నారు

ఆ తరువాత పత్రికలవారు తిరిగి శ్రీ వీరేంద్రపాటిల్ ఇంటికి వెళ్ళినప్పుడు నాయకులు అల్లరంగా ఇషాగోష్ఠిగా మాట్లాడుకొంటున్నారు

శ్రీ మసాని ప్రకటన ఉదయ వలసిందిగా ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ డి. మిశ్రా పత్రికలవారిని కోరారు.

ఆ ప్రకటన జరిపినందుకాత "వద్దవాలిదు. మనం మాందుకుపోదాం" అని శ్రీ మిశ్రా, మరి కొంతమంది వ్యాఖ్యానించారు.

అతరువాత మూడుపాలు లవయిన్ ప్రకటనను శ్రీ దాశీ పాయ్ చదివారు

"ఇది అసంపూర్తి ఫ్రంట్" అని కొంతమంది విలేకరులు వ్యాఖ్యానించారు.

వామపక్షాల ఫ్రంట్‌కు కొత్తకాంగ్రెస్‌పాతికూల్యం

కమ్యూనిస్టు నాయకుడు రాజేశ్వరరావు విమర్శ

విజయవాడ, జనవరి 4 —

అభ్యర్థుల నిర్ణయం విషయంలో తమ పార్టి "అధికార కాంగ్రెసు అనుగ్రహం"పై ఆధారపడడంకంటె, స్వశక్తితోనే పోటీ చేయడానికి ప్రాధాన్యత నిస్తుందని కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు చెప్పారు.

పి.డి.కె.డి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ, అయిదవ లోకసభ, రాష్ట్రశాసన సభలకు జరిపబడే కలిగా వుండాలని కమ్యూనిస్టు పార్టీ అభిలాష అని ఆయన అన్నారు.

అభివృద్ధి విర

మూడు ప్రజాస్వామిక పక్షాలతో అఖిలభారత ఫ్రంట్ ఏర్పాటు

మధ్యంతరం ఎన్నికలలో కొత్త కాంగ్రెస్‌ను ఓడించేందుకు పాత కాంగ్రెస్, జనసంఘ్, ఎస్. ఎస్. పి. ల నిర్ణయం

ఐక్యసంఘటనలో స్వతంత్రపార్టీ చేరే సమస్య జాతీయకార్యవర్గానికి నివేదన

న్యూఢిల్లీ, జనవరి 3—

లోకసభకు జరిగే వచ్చే మధ్యంతరం ఎన్నికలలో కొత్త కాంగ్రెస్‌ను ఓడించేందుకుగాను జాతీయ స్థాయిలో ఎన్నికల సర్దుబాట్లు చేసుకునేందుకు, ఫ్రంట్‌గా ఏర్పడేందుకు ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘ్ సంయుక్త సోషలిస్టు పార్టీలు నేటి రాత్రి అంగీకారానికి వచ్చాయి.

ఈ మూడు పక్షాలు ఒక సంయుక్త ప్రకటనపై సంతకాలు చేస్తూ, "నేడు దేశాన్ని విరక్తజనకమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన మార్గాన తీసుకువెళుతున్న ప్రస్తుత ప్రభుత్వాన్ని ఓడించేందుకుగాను. లోకసభకు జరిగే ఎన్నికలలో కలసి పోటీచేయడానికి ప్రయత్నిస్తాం" నిర్ణయించుకున్నామని చెప్పాయి.

"దేశానికి ప్రత్యామ్నాయ మార్గం"

మూడు పక్షాలు జారీచేసిన సంయుక్త ప్రకటనపై పాత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ దాత్‌పాయ్, ఎస్. ఎస్. పి కేంద్ర పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ రామ్‌సేవక్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండిజ్‌లు సంతకాలు చేశారు.

ఆ ప్రకటనలో ఇలా వుంది :—

"నేడు దేశానికి తక్షణావసరమైన ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపేందుకు పక్షం ఎన్నికలలో కలసి పోరాడేందుకు మేము అంగీకరించాం. ఈ లక్ష్యం రూపొందించుకోగోరే ఇతర పార్టీలు, గ్రూపులు, వ్యక్తులు మాతో చేతులు కలుపవలసిందిగా ఆహ్వానిస్తున్నాం.

"దేశ మంతటా ప్రతి లోకసభ నియోజకవర్గంలోను అంగీకృతమైన ఒక అభ్యర్థిని నిలబెట్టాలని. ఆ అభ్యర్థిని మా అన్ని పార్టీలు బలపరచాలని అంగీకరించాం.

"నియోజకవర్గాల కేటాయింపు అభ్యర్థుల ఎన్నిక ఈ పార్టీల, సహకారం అందించే ఇతర పార్టీలతో ఏర్పడే సమన్వయ సంఘం పరిశీలించి నిర్ణయిస్తుంది" నేటి తర్వాతలో వి. కె. డి ప్రతినిధులు పాల్గొనలేదు.

శ్రీ మసానీ ప్రకటన

ఈ ప్రకటన వెలువడడానికి కొద్దిగా ముందు స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ మసానీ (సమాజ్‌వాదీ పక్షం సమావేశం నుంచి హడావుడిగా బయటికి వెళ్ళిపోయాడు.

తరువాత ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, "ప్రతిపక్షం కాంగ్రెస్ జూన్ 28 నాటి ఎ. ఐ. సి. సి. తీర్మానం (సరారం సంపూర్ణమైన ఐక్యసంఘటనగా గాక, ఎన్నికల సర్దుబాట్లను మాత్రమే ఇప్పుడు మాదించుకుంటున్నదని" తర్వలంలో తాను ప్రస్తుతం విరమించుకుంటున్నానని చెప్పాడు.

ఈ నూతన ప్రతిపాదనను తాను జనవరి 13వ తేదీన మద్రాసులో జరిగే పార్టీ జాతీయ కార్యవర్గం ముందు పెడతానని, ప్రస్తుతం తనకు వున్న అధికారం కలిగిన కార్యక్రమంపై ఆధారపడిన పొత్తుకు మాత్రమే సరిపుచ్చుతాను శ్రీ మసానీ అన్నారు.

పాత కాంగ్రెస్ నాయకులు పూగిపోలాలు వదులని శ్రీ మసానీ అరోపించాడు.

ఎస్. ఎస్. పి. నాయకులు కె. చ్చి వ పత్రిక్ల మూలంగా పాత కాంగ్రెస్ గతంలో స్వతంత్ర, జనసంఘంతో సంపూర్ణ ఐక్య సంఘటన కుదుర్చుకోవాలనని ఆ చ్చి వ హామీని నమ్మలేనిందని శ్రీ మ సా వి అన్నారు.

తాము సర్దుబాట్లవరకు మాత్రమే అంగీకరించగలమని ఎస్. ఎస్. పి నాయకులు తెలిపారని శ్రీ మసానీ చెప్పాడు. అయినా శ్రీ నిజలింగప్ప ఎస్. ఎస్. పి పక్షానికి లొంగిపోయాడని అయన అన్నారు.

సిద్ధాంత పరమైన ప్రకటనపై శ్రీ మసానీ స్వతంత్రప్రతినిధుల సమావేశంలో వివరాలు. "సూత్రబద్ధమైన ఎన్నికల ఒప్పందానికి తక్కువదానికి అంగీకరించడానికి నాకు అధికారంలేదు. మద్రాసులో వచ్చే 13వ తేదీన సమావేశం ముందు ఈ కొత్త ప్రతిపాదనను ఉంచుతాను. ఈ పరిణామం పై వైఖరిని వివరించే బాధ్యత పోయాడే" అని ఆ ప్రకటనలో శ్రీ మసానీ తెలియజేశారు.

తాను రేపు బొంబాయి వెళుతున్నానని అయన చెప్పారు.

సమావేశం నుంచి శ్రీ మసానీ వెళ్ళిన అనంతరం, అధికారాలు మంచి అప్పుడే వచ్చిన శ్రీ దాత్‌పాయ్ శ్రీ నిజలింగప్ప నివాస గృహంలో జరిగిన చర్చలలో పాల్గొన్నారు. శ్రీ మసానీ పత్రికా గోష్ఠిలో శ్రీ దాత్‌పాయ్ అయనను కలుసుకున్నారు. అయినప్పటికీ శ్రీ మసానీ తిరిగి వచ్చి, నేడు జరిగిన చర్చల వివరాలను తెలియజేశారు.

ప్రధానికి దోహదకారిగా నివేదిక

కార్యవర్గానికి సమర్పించేందుకు ప్రజా సమితిచే ఉపసంఘం నియామకం

("ఆంధ్రజ్యోతి" వార్తావిరి)

హైదరాబాద్, జనవరి 3 — ప్రధాన మంత్రికి తెలంగాణా సమస్య పరిష్కారానికి దోహదకారిగా తగిన నివేదికను రేపు పొలిటికల్ కార్యవర్గానికి నివేదించవలసిందిగా కోరుతూ తెలంగాణా ప్రజాసమితి 14 మంది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఇందులో శ్రీయుతులు నూకల రామచంద్రారెడ్డి, వి. బి. రాజు ప్రభృతులు వున్నారు.

వీరు ఇంకా కొన పాగుతూ పోతున్నారు. ఈ రోజు పాయంత్రం వరకు జరిగిన చర్చలలో తెలంగాణా సమస్య పరిష్కారం తప్ప తమ నిజాయితీని ప్రదర్శిస్తూ దాదాపుగా అనేక సూచనలు చేసినట్టు అధికార వర్గాల్లోనూ తెలుస్తున్నది.

ప్రధానంగా ఈ సమస్య పరిష్కారానికి అడ్డుగా నిలుస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిజని మంచి వైదొలగాలని ప్రధాన మంత్రి కోరాలని వారు సూచించారు.

ఈ సమస్య 1977 వరకు ఎటువంటి నిర్ణయ పరిష్కారం లేకుండా వాయిదా వేయడం తప్ప మరో మార్గం చూపలేదు.

1956 జూన్ నాటికి ఆంధ్ర సమస్య పరిష్కారం జరగాలని శ్రీ మూకల రామచంద్రారెడ్డి సూచించినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ చర్చలలో ప్రధాన మంత్రితో తమ్మలు జరిపిందుకు అనేక ప్రత్యామ్నాయ సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.



ఇండియాలో కాంగో రాయబారిగా నియమించబడిన శ్రీ జోసెఫ్-ఉగోలిన్ జెజా ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి తన నియామక పత్రాలను సమర్పిస్తున్న దృశ్యం

'ఇండికేట్-కమ్యూనిస్టు పొత్తును ఓడించాలి'

కేరళలో అన్ని పక్షాలతో చర్చలు జరుపుతున్నట్టు పాత కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

కొచ్చిన్, జనవరి 3 —

లోకసభకు జరుగనున్న మధ్యంతరం ఎన్నికలలో "ఇండికేట్-కమ్యూనిస్టు పార్టీల పొత్తును, నియంతృత్వాన్ని ఓడించేందుకుగాను. కేరళలోని అన్ని ప్రతిపక్షాల సహకారాన్ని ఎట్టి అరమరికలు లేకుండా తీసుకునేందుకు పాత కాంగ్రెస్ ఆయా పక్షాల నాయకులతో మనసిచ్చి హృదయపూర్వకమైన చర్చలు ప్రారంభించినదని కేరళ ప్రదేశ్ పాత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకర్ నారాయణన్ నేడిక్కడ ప్రకటించారు.

తాము చర్చలు జరుపుతామని పేర్కొంటున్న ప్రతిపక్షాలలో మార్క్సిస్టు పార్టీ కూడా వున్నదని శ్రీ శంకర్ నారాయణన్ తెలిపారు.

వచ్చే ఎన్నికలలో కొత్త కాంగ్రెస్—కమ్యూనిస్టు కూటమిని తుడిచిపెట్టేందుకు మేము జరుపుతున్న ప్రయత్నాలు ఇలా ప్రదంకాగలవన్న విశ్వాసం మాకున్నది" అని అయన అన్నారు.

ఇతర పార్టీలతో తాను జరిపిన చర్చల సరళి గురించి శ్రీ కామరాజ్‌కు వివరించేందుకు శ్రీ శంకర్ నారాయణన్ పాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ కె. వి. అబ్రహాంతో కలసి జనవరి అయిదవ తేదీన మద్రాసు వెడుతున్నారు.

తమ తక్షణ లక్ష్యం — ప్రజాస్వామ్య వ్యతిరేక, జాతీయ వ్యతిరేక పార్టీలైన కమ్యూనిస్టుల లాబీవారితో చేతులు కలిపిన శ్రీమతి ఇందిరా గాంధి వ్యక్తిగత నియంతృత్వాన్ని శాశ్వతంగా తొలగించడమేనని, ఎన్నికలకు విరిద రాజకీయ పార్టీల మధ్య సిద్ధాంత విభేదాలు ప్రధానం కావని అయన అన్నారు.

ఆమాటకొస్తే, ఒక రాష్ట్రంలో కమ్యూనిస్టులతో చేతులు కలిపడంలో గాని, మరొక చోట ముస్లింలీగ్‌తో పొత్తు పెట్టుకోవడంలో గాని, వేరొకచోట వి. కె. డి తో ఒప్పందాలు కుదుర్చుకోవడంలో గాని శ్రీమతి ఇందిరా గాంధి "సిద్ధాంత" ప్రవక్త తేజం లేదని శ్రీ శంకర్ నారాయణన్ అన్నారు.

అసలు తన నిరంకుశ అధికారాన్ని నిలబెట్టుకుని, కాపాడుకోవాలన్న కాంక్షయంతో మాత్రమే వున్నందున, ఈ దేశంలోని ప్రతిపక్షాలకి ఒకే ఒక లక్ష్యం వుండాలని, అమెను గద్దె దింపడమే ఆ లక్ష్యమని అయన అన్నారు.

ఇప్పుడు అమెను తొలగించకపోతే, దాదాపుదేశంలో ప్రజాస్వామ్యం నిలబడకపోవచ్చని అయన అన్నారు.

మార్క్సిస్టులపట్ల అనుసరించే వైఖరి

శ్రీ శంకర్ నారాయణన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మార్క్సిస్టులు ఎలాగూ ఈ ఎన్నికలలో అధికారానికి రాలేకపోయే లేదని, అందువల్ల "మార్క్సిస్టు వ్యతిరేక వినాశం" ఈ సమయంలో అర్థం లేదని అన్నారు.

ఈఎన్నికలఅనంతరంతిరిగితాను ప్రధానిని కాగలనని ఆశిస్తున్నానంటూ శ్రీమతి ఇందిరా గాంధి ఢిల్లీ పత్రికా గోష్ఠిలో ప్రకటించడాన్ని అయన సమర్పించారు. ప్రజాస్వామిక వ్యవస్థ దాయాదనకు అమెకు ఎంత తక్కువ గౌరవం వుందో దీనివల్ల స్పష్టమవుతున్నదని అయన అన్నారు.

అంతేకాదు అలాంటి ప్రకటనలు చేయడం ద్వారా అమె ఒక పైపున మధ్యంతర కమ్యూనిస్టు పార్టీలను తాను ప్రేమిస్తానని తెలిపే విరవనను ఉత్తర భారతదేశంలో హిందూ, మితవాద శక్తుల ఓట్లను రాబట్టుకోవాలనికోగాక, పెద్ద పారిశ్రామికవేత్తలను, ఇతరులను బెదిరించడానికి కూడా చూస్తున్నారని అయన అన్నారు.

కేరళ శాసనసభకు గతసారి జరిగిన మధ్యంతరం ఎన్నికలలో తమ పార్టీ తన సభ్యుల్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడానికి సహాయపడిన కార్టీలను వంచించడానికి కొత్త కాంగ్రెస్ అప్పుడే తన జాలం ప్రారంభించినదని శ్రీ శంకర్ నారాయణన్ ఆరోపించారు

ఇండో-చైనాలో శాంతిసాధనకు కృషి

కెనడా సంసిద్ధత

టోక్యో జనవరి 4— ఇండో-చైనాలో శాంతిసాధనకు తన సహాయం అవసరమైతే కెనడా పరుకుపడిడి ఉపయోగించడానికి సిద్ధంగా వున్నదని ప్రధాని పియర్సన్ ఇక్కడే చెప్పాడు

నేడు ప్రకటించబడిన ఒక ఇంటర్వ్యూలో అయన అలా అన్నట్టు పేర్కొనబడింది.

జపాన్ దిన పత్రిక యోమియురి షింబున్ ఇచ్చిన ఒక ప్రశ్నావళికి సమాధానం చెబుతూ అయన ఇలా అన్నాడు :

"అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌లో సభ్యదేశంగా, ఇండో—చైనాలో శాంతిని పాదిండడానికి ఏ సమయంలోనైనా కెనడా పరుకుపడిడి ఉపయోగించేందుకు సిద్ధంగా వుంది."

పోలింగ్ తేదీలు

(1వ పేజీ తరువాయి)

శ్రీ సేన్ వర్మ ప్రధాన ఎన్నికల అధికారులకు చెప్పినట్టు తెలుస్తున్నదిగా

ఆఫీసరు తమ బాధ్యతలను గుర్తించి నవి చేయాలని కోరుతూ ఎన్నికల నిర్వహణలో పాల్గొనే ఉద్యోగులు దాదాపు ఎనిమిదిగంటలు వుండాలని, ఎలాంటి పక్షపాతానికి లోనుకాకుండా, ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా జరిపేటట్టు చూడాలని శ్రీ వర్మ కోరారు.

ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం అక్కడి కాకుండా బ్యాలెట్ పత్రాలను బయట అచ్చు వేయించాలని శ్రీ సేన్ వర్మ సూచించినట్టు తెలుస్తున్నది.

ఎన్నికలను తొలుతూ చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వాల ప్రింటింగ్ ప్రెస్‌లలో అడవంగా బ్యాలెట్ పత్రాలను అచ్చు వేయించినట్టు అధికార పార్టీ పై వచ్చిన ఫిర్యాదులలో ఒకటి. మరొక రాష్ట్రంలో అచ్చువేయిస్తే ఈ ఆరోపణకు తావు లేకుండా చేయవచ్చు

సీనియర్ ఉద్యోగులను రిటర్నింగ్ ఆఫీసర్లుగా, ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా నియమించాలని, అలా అయితే వారు తమ ఉద్యోగ బాధ్యతలను గుర్తించి నడుచుకుంటారని కూడా శ్రీ వర్మ ప్రధాన ఎన్నికల అధికారులను కోరినట్టు తెలుస్తున్నది.

ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్‌లో స్వతంత్ర పార్టీ చేరిక

పాత కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ మనుభాయ్ పటేల్ ఆశాభావం

అహమ్మదాబాద్, జనవరి 4 —

శ్రీమతి ఇందిరా గాంధిని అధికారంనుంచి తొలగించడానికి పాత కాంగ్రెసు, జనసంఘం, ఎస్. ఎస్. పి. లతో ఏర్పడిన ఫ్రంట్‌లో స్వతంత్రపార్టీ కూడా చేరగలదన్న ఆశాభావాన్ని పాత కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ మనూభాయ్ పటేల్ వెలిబుచ్చారు.

లోకసభకు జరగనున్న ఎన్నికలను గురించి ఢిల్లీలో నాలు పార్టీల మధ్య జరుగుతున్న సమావేశంలోని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ మసానీ విస్మయం వెలిబుచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ప్రారంభంలో ఏర్పడిన దిక్కుతోచనటి నిస్పృహ చెందవద్దని అయన అన్నారు.

శ్రీమతి గాంధిని అధికారంనుంచి తొలగించడానికి స్వతంత్రపార్టీ ఈ ఫ్రంట్‌లో అధికారంగా చేరగలదన్న ఆశాభావాన్ని శ్రీ పటేల్ వ్యక్తంచేశారు.

శ్రీ భాజ్‌పాయ్ వ్యాఖ్య

నిన్న రాత్రి మూడు ప్రజాస్వామ్య పక్షాల పాతకాంగ్రెసు జనసంఘం, ఎస్. ఎస్. పి నాయకుల సంయుక్త ప్రకటన వెలువడిన తరువాత శ్రీ దాత్‌పాయ్ పత్రికలవారితో మాట్లాడుతూ "నిన్నటికి ఈ రోజుకి పరిస్థితి మారుతుంది. నిన్న మూడు పార్టీలు వున్నాయి. ఈ రోజు మూడు పార్టీలు వున్నాయి. అయితే ఈ రోజు స్వతంత్ర పార్టీ తరువాత ఎస్. ఎస్. పి చేరింది." అని అన్నాడు.

స్వతంత్ర పార్టీ జాతీయ కార్యవర్గం నుంచి శ్రీ మసానీ కొత్తగా ఆదేశాలు పొందేవరకు నిర్ణీతంగానున్న అవసరం లేదని పాతకాంగ్రెసు, ఎస్. ఎస్. పి నాయకులు అభిప్రాయపడ్డారు

"పాలక పక్షాన్ని ఓడించడానికి జాతీయ, ప్రజాస్వామ్య ఎజెండాన్నిటికో విస్తృత ప్రాతిపదికన ప్రజలను సమీకరించడం నేడు అత్యవసరం.

శ్రీ మురార్జీ ఆశాభావం

అహమ్మదాబాద్, జనవరి 4 — పాత కాంగ్రెసు జనసంఘం, ఎస్. ఎస్. పి. ప్రంట్‌లో స్వతంత్ర పార్టీ కూడా చేరగలదన్న ఆశాభావాన్ని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ వెలిబుచ్చారు

బొంబాయి బయలుదేరే ముందు పత్రికల వారితో మాట్లాడుతూ, బొంబాయిలో శ్రీ ఎం. ఆర్. మసానీని కలుసుకోనగలనని అయినను సంప్రతింపులు తిరిగి వచ్చేటట్టు ఒప్పించడానికి యత్నించగలనని అయన అన్నారు.

నిరాకరణ

(1వ పేజీ తరువాయి)

దని అధికార కాంగ్రెసు సమావేశం నుంచి నట్లు తెలుస్తున్నది.

కాగా, మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ నరాదే పార్లమెంటరీ సమావేశం అనంతరం విన్న పాయంత్రం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇండియా రిపబ్లికన్ పార్టీ, ప్రజా సోషలిస్టు, కార్మిక పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవడానికి మేము అంగీకారం వున్నట్టు తెలియజేశారు.

ఈ విషయాన్ని గురించి చర్చలకు రిపబ్లికన్ పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీల ప్రతినిధులను మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు ఆహ్వానించింది ఈ చర్చలు నేడు జరగవచ్చు.

పార్టీ పార్లమెంటరీబోర్డు నేడు తిరిగి సమావేశమై ఎన్నికల సర్దుబాట్లు చేసికొనడానికి జరిపిన ప్రయత్నాలను సమీక్షించగలదని శ్రీ నరాదే చెప్పారు

విన్న రాష్ట్ర సమావేశమై ప్రాథమిక తర్పలు జరిపినట్లు అయన చెప్పారు ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ హాజరుకాలేదు.

పార్టీ టికెట్లకొరకు మూడు ఏగా దరఖాస్తులు వచ్చినవని, వారిలో శ్రీ తులసీదాస్ జాదవ్ శ్రీ మోహన్ ధారియా, ముగురు స్త్రీలు వున్నారని. కేంద్ర ప్రభుత్వం సహాయ శాఖ సహాయ మంత్రి శ్రీ అర్. కె. ఖాడిల్కర్ కూడా పోటీచేయడానికి తన సంసిద్ధతను ప్రకటించారని శ్రీ నరాదే చెప్పారు.

బి. కె. డి. వైముఖ్యం

(1వ పేజీ తరువాయి)

క్రంగా పోటీచేయగలదని వి కె డి వర్గం వాదం చెబుతున్నప్పటికీ, వి కె.డి తో ఏదో ఒక విధంగా అవగాహనను రావచ్చునని ఎస్. ఎస్ పి నాయకులు ఇప్పటికి విశ్వసిస్తున్నారు.

తమ అభ్యర్థులు లేని నియోజకవర్గాలలో వి కె డి. కొత్త కాంగ్రెసేతర పార్టీల అభ్యర్థులను బలపరచే అవకాశాలు కలవని ఆ వర్గాలవారు చెబుతున్నారు.

ఎటి ఎరిసిటులలో మ కొత్త కాంగ్రెసును వి కె డి బలపరచబోదని ఆ వర్గాలవారు స్పష్టంచేశారు.

"ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం కారాదు"

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి నాలు ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ జనవరి 4—

పాత కాంగ్రెసు, జనసంఘం, ఎస్. ఎస్. పీ; స్వతంత్ర పార్టీల నాయకులు నేడు రాష్ట్రపతి శ్రీ వి వి. గిరిని కలుసుకొని లోకసభకు జరగనున్న మధ్యంతరం ఎన్నికలలో ప్రభుత్వం తన యంత్రాంగాన్ని, వనరులను దుర్వినియోగం చేయకుండా తగు చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం చర్యలను ఎరికీలించడానికి వాటిని పర్యవేక్షించడానికి నాధ్యమైనంత త్వరలో రాజ్యసభ సమావేశం ఏర్పాటుచేయాలనికూడా వారు రాష్ట్రపతిని అర్థించారు.

లోకసభ లేనప్పుడు న్యాయంగా, స్వతంత్రంగా ఎన్నికలు జరిగేటట్టు చూడవలసిన ప్రత్యేక బాధ్యత కలదని వారు సూచించారు.

ఈ ప్రతినిధివర్గంలో డాక్టర్ రామమనోహర్ సింగ్, శ్రీ బలరాజ్ మధోక్ శ్రీ రాజ నారాయణ్, శ్రీ దత్యోపాధ్యాయ ఠేంగ్డి, శ్రీ పీతాంబర్‌దాస్ శ్రీ ఎస్. డి మిశ్రా ప్రభృతులు వున్నారు.

ఈ ప్రతినిధివర్గం చెప్పిన అంశాలను రాష్ట్రపతి ఓపికతోనే విని, లోకసభ ఎన్నికలు స్వేచ్ఛగాను, సక్రమంగా జరగాలనే కోరుకుంటున్నట్టు తెలుపుతున్నది.

రక్షణ సర్వీసులకోసం అడ్డగా ఇచ్చిన పెక్కు జీపులను ఎన్నికలకోసం ప్రధానంగా పాలకపక్షం ఉపయోగానికి మళ్ళించినట్టు ఆ మెమొరాండంలో పేర్కొన్నారు

ఇప్పటివరకు ప్రధాని మరు ప్రధాని, హోం మంత్రి, రక్షణ మంత్రి మాత్రమే ఉపయోగించుకొనడానికి వరిమితమైన రక్షణ శాఖ విమానాలను ఇప్పుడు ప్రధాని అనుమతితో ప్రతి మంత్రి ఉపయోగిస్తున్నారని వారు మెమొరాండంలో పేర్కొన్నారు

ప్రస్తుతం వున్న ప్రభుత్వం అధికారాన్ని ప్రభుత్వం మాత్రమేనని అది ఎట్టి నిర్ణయాలను గైకొనరాదని కూడా స్పష్టంచేయాలని ఆ ప్రతినిధివర్గం రాష్ట్రపతిని కోరింది.

వాణిజ్యం-ఒప్పందంపై నేపాల్ వైఖరి—ఢిల్లీ వర్గాల విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 4—

రాధికాపూర్ ద్వారా పాకిస్తాన్‌తో సంబంధాలు పుంజీతీరాలని నేపాల్ పత్రికచేయడం, వాణిజ్య ఒప్పందం విబంధనలను అతిక్రమించకుండా గైకొనే చర్యల విషయంలో నేపాల్ భారత ప్రభుత్వాన్ని నమ్మకపోవడమే ఇరు దేశాలమధ్య నూతన వాణిజ్య ఒప్పందం కుదరకపోవడానికి కారణమని తెలుస్తున్నది.

రూ మార్గంద్వారా పాకిస్తాన్‌తో సంబంధాలు పెట్టుకొని తీరాలని నేపాల్ పట్టుపట్టడంపై గందరగోళంగాను, కుత్సిత పూర్వకంగాను వున్నట్లు భారత వర్గాలకు కనిపిస్తున్నాయి.

ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య వాణిజ్యానికి రాధికాపూరు రైలు మార్గాన్ని 1965 వరకు ఉపయోగించే వారు. పాకిస్తాన్‌తో నేపాల్ వాణిజ్యానికి ఆమార్గం కూడా ఉపయోగపడేది.

నేపాల్ ప్రకటనపై ఇండియా విమర్శ

కిరిపత్రాయిలు, పెట్రోలు వంటి అత్యవసర సరకుల సప్లయిని ఇండియా ఆపివేసినందువలనే నేపాల్ జ్ఞప్తేజ్ప్త భారత ప్రభుత్వం అవసరమనిపిస్తే ఎరికీలించగలదని కూడా అయన పేర్కొన్నారు.

"ప్రజా సమితి నిర్ణయం" కోసం వేచివున్నాం

తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని చేసిన సూచనలను పరిశీలిస్తున్న తెలంగాణా ప్రజాసమితి తుది నిర్ణయం కోసం తాము వేచి వున్నామని శ్రీ నంజీవ రెడ్డి తెలిపాడు. ప్రజాసమితి నిర్ణయం తరువాత తమ పార్టీ తెలంగాణా మంచి పోటీ చేసే విషయమై ఒక నిర్ణయానికి వస్తుందని అయన అన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పక్షం (ఫ్రంట్) విషయం పరిశీలించి అడిగిన ప్రశ్నకు జనవరి 11 వ తేదీ తరువాతనే ప్రజాస్వామ్య పక్షం అధ్యక్షుల తుది జాబితా ప్రకటించి తరువాత, ఆ విషయం తాను చెప్పగలుగుతానని అయన అన్నాడు.

"మా విషయం కోసం ఉత్సాహంతో పనిచేసే వాడు అనేక మంది వున్నారు. రేపటి విషయంలో మే మాకున్న ఇబ్బందులు. అధికార కాంగ్రెసుకు వ్యతిరేకంగా మేము పోరాడవలసి ఉంది. తన అధికారం, తమ పార్టీ పేరిందిన విధుల అనుకూలతను ఉపయోగించుకోడానికే ప్రధాని మధ్యంతరం ఎన్నికలు జరుపుతున్నారు" అని శ్రీ నంజీవ రెడ్డి అన్నాడు.

రాష్ట్రంలోని స్వతంత్ర పార్టీ నాయకులతో ఒక అవగాహనకు రావడానికి తమ పార్టీకి పెద్ద ఇబ్బంది లేదని, ఎక్కువ మంది స్వతంత్ర పార్టీ నాయకులు స్వాతంత్ర్య పోరాట సమయంలో తమ సహకారులని అయన చెప్పాడు.

తమ పార్టీలో అనేకమంది మాజీ రాజులు, జమీందార్లను పెట్టుకొని తమ పార్టీ అభివృద్ధికరమైనదని అధికార కాంగ్రెసు ఎలా చెప్పుకుంటున్నదో అనుకు ఆశ్చర్యం కలిగిస్తున్నదని శ్రీ నంజీవరెడ్డి అన్నాడు. ఇంగ్లాండులో తమ గతఅర్థశతి మాజీరాణి అని అయన చెప్పాడు. "నేను రాష్ట్రం విడిచిపెట్టి వెళ్ళగానే, రోడ్డు రవాణా జాతీయకరణ అగిపోయింది. పార్శ్వపుస్తకాల జాతీయకరణ నిలిచిపోయింది. జాతీయకరణ పోవడం గురించి మాటలు చెప్పడమేగాని అమలులో పనే విషయం ఎటించుకోడు అని అయన చెప్పాడు

శ్రీ నంజీవరెడ్డి నేడు జిల్లా పార్టీ నాయకులతో సాధారణ చర్చలు జరిపాడు. రేపు జిల్లాల వారీగా చర్చలు జరుపుతాడు

ఎన్నికల వ్యూహానికి త్వరలో తుది రూపం ఇవ్వడానికి ఇతర పార్టీల నాయకులతో ఆయన వరుసగా సమావేశాలు జరుపుతాడు.

"బెంగాల్ అసెంబ్లీకికూడా ఎన్నికలు జరపాలి"

లేకపోతే శాంతి భద్రతలు మరింత అధ్వాన్నమవుతాయని పి.సి. సేన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 3—

పశ్చిమ బెంగాల్‌నుంచి లోకసభకు జరిగే మధ్యంతరం ఎన్నికలతోపాటు రాష్ట్ర శాసనసభకు కూడా ఏక కాలంలో ఎన్నికలు జరపకపోతే, ఇప్పటికే ఆందోళనకరంగా వున్న శాంతి భద్రతల పరిస్థితి "మరింత అధ్వాన్నం కావచ్చు"నని మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు హెచ్చరించారు.

రాష్ట్రంలో ప్రతిపక్షం కాంగ్రెస్ అధికారానికి సహకరిస్తున్న శ్రీ సేన్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

శాసనసభకు కూడా ఎన్నికలు జరుగుతాయో, లేదో ఇంకా స్పష్టంగా తెలియక పోయినప్పటికీ, పాత కాంగ్రెస్ పార్లమెంటరీ శాసనసభా నియోజకవర్గాలకు తన అభ్యర్థులను నిలబెట్టే కార్యక్రమంలో ముందుకు సాగుతున్నదని శ్రీ సేన్ తెలిపారు.

పార్టీ అభ్యర్థుల తుది జాబితా జనవరి 25వ తేదీలోపలికి సిద్ధం కానున్నదని అన్నారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో సహా ఏ యితర పార్టీతోనూ పాత కాంగ్రెస్ ఎన్నికల పొత్తు పెట్టుకోదని శ్రీ సేన్ తెలిపారు. 40 లోకసభ స్థానాలకు, 280 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తుందనిచెప్పాడు.

శ్రీ సేన్ రెండు సంవత్సరాల తరువాత ఢిల్లీ అర్బన్‌కంటిలో తిరిగి ఇదే ప్రతిపాదన అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో శ్రీ సేన్ మూడువారు సమావేశమైనారు. రాష్ట్రంలో పాత అవకాశాలను గురించి చర్చించారు. అయిన శ్రీ మురార్జీ దేశాయ్‌ని కూడా కలుసుకున్నారు.

1970 మే నెల తర్వాత అన్నైజేషన్ సాయిలో వారు ఎదిస్థితి గణనీయంగా మెరుగైనదని శ్రీ సేన్ అన్నారు.

రాబోయే ఎన్నికలలో పాత కాంగ్రెస్ అవకాశాలు ఎలా వుంటాయి అని విలేకరులు ప్రశ్నించగా, అది అనేక అంశాలపై ఆధారపడివుందని, అన్నారు

బహుముఖ పోటీలు వున్నచోట పాత కాంగ్రెస్ ఎక్కువ లోకసభ అసెంబ్లీ స్థానాలను గెలుచుకోవచ్చునని అయన సూచించాడు. తాను ఆరాంబాగ్ శాసనసభ నియోజకవర్గం నుంచి తిరిగి పోటీచేయనున్నానని తెలిపాడు.

హైదరాబాద్‌లో దివ్యజ్ఞాన మహాసభలు

ఈ నెల 17 నుంచి 24 వరకు అఖండ హరినామ సప్తాహం

హైదరాబాద్, జనవరి 4 — అఖిల భారత దివ్యజ్ఞాన సమాజం 22 వ మహాసభ, రాష్ట్ర దివ్యజ్ఞాన సమాజం 14 మహాసభ ఈ నెల 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో జరుగుతాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీమతి రాజీ కుమారి పిల్లి బోసుకులుగా, శ్రీ టి పేలుగా పాల్ కార్యదర్శిగా, శ్రీ ఏ. వెంకటేశ్వర్లు కోశాధికారిగా ఒక ఆహ్వానసంఘం ఏర్పాటైంది.

మహాసభలకు పూర్వం ఈ నెల 17 నుంచి 24 వరకు అఖండ హరినామ సప్తాహం శ్రీ స్వామి అవధూతేంద్ర సరస్వతి మహరాజ్ అధ్యక్షతన జరుగుతుంది. ఈ సందర్భంగా పేద ఎండికులు, ముసలివారు అనే వేదాంత బోధ జరుపబడింది.

రాష్ట్రంలోని పట్టణాల హోటళ్లను ఎన్నికలలో పెరగాడు జరిపడం ఖర్చుల కోటి కూడా యీ సంద

"లోకసభ రద్దుతోపాటు లైసెన్సుల మంజూరు"

ఇందిరప్రభుత్వం ఎత్తుగడలపై పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ మిశ్రా ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 3— లోకసభను రద్దుచేసిన తరువాత ఇందిరా గాంధి ప్రభుత్వం వివిధ సంస్థలకు అనేక లైసెన్సులు మంజూరు చేసినదని రాజ్యసభలో ప్రతిపక్షం కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నేడు ఆరోపించారు.

వాటిలో ఎక్కువ భాగం రు. 700-800 కోట్ల పెట్టుబడిగల పారిశ్రామిక సంస్థలకు వెళ్ళాయని శ్రీ మిశ్రా చెప్పారు.

నేడు మూడు ప్రధానస్వామిక పక్షాలకు, ఎస్. ఎస్. పి నాయకులకు మధ్య జరిగిన సమావేశం అనంతరం వృత్తిలవారితో మాట్లాడుతూ శ్రీ మిశ్రా ఈ వివరాలు చెప్పారు.

ఈ సమావేశం స్వేచ్ఛాయుతమైన మధ్యంతరం పార్లమెంటరీ ఎన్నికలు జరిగే టట్లు చూసేందుకు మార్గాలను, పద్ధతులను గురించి చర్చించినదని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రయోజనాల కోసం ప్రధాని నాయకత్వాన ప్రభుత్వయంత్రాంగం దుర్వినియోగం కాకుండా నివారించే మార్గాలను కూడా పార్టీ నాయకులు చర్చించారని ఆయన చెప్పారు.

లైసెన్సులు పొందిన పారిశ్రామిక సంస్థల పేర్లను తెలుపుకూడా అని విలేకరులు అడుగగా, ఆ జాబితా తనవద్ద లేదని, పైగా వేటికి ఆ లైసెన్సులు ఇచ్చారో ఆ సంస్థలను తాను విలేకరులకు వెల్లడించ జాలనని ఆయన అన్నారు.

అయితే, ప్రభుత్వం పార్లమెంటు విరమించిన విధానాలకు విరుద్ధంగా ఈ లైసెన్సులు మంజూరుచేయడం జరిగినదని శ్రీ మిశ్రా అన్నారు.

రాష్ట్రపతికి, ఎన్నికల కమిషనర్‌కు విజ్ఞప్తి

వచ్చే మధ్యంతరం ఎన్నికలలో ప్రధాన మంత్రి తన పార్టీకి అనుకూలంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగపరచకుండా నిరోధించాలని కోరేందుకు పాత కాంగ్రెస్, జనసంఘ్, స్వతంత్ర, ఎస్. ఎస్. పి నాయకులు రేపు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుకొనున్నారు.

ఇదే సమస్యపై వారు ప్రధాన ఎన్నికల అధికారి కూడా కలుసుకొని, వేర్వేరుగా, సమూహంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కోరనున్నారు.

ఈ సమస్యలపై జరిగిన సమావేశానికి శ్రీయుతులు ఎస్. ఎస్. మిశ్రా, రాజ్‌నారాయణ్, మహావీరత్యాగి, పీతాంబర్‌దాస్, ఎల్. కె అద్వాని, రాజ్‌నేక్ యాదవ్, రాజీ రేలు హాజరయారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీ వెళ్ళిన ఏడువందలమంది రైతులను వుద్దేశించి ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య

శ్రీనగర్‌లో పెద్ద అగ్ని ప్రమాదం

ప్రభుత్వ ప్రెస్ దగ్గర

శ్రీనగర్, జనవరి 3— పట్టణం మధ్యలో వున్న జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వ ప్రెస్‌కు నేటిరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధం కావడం వల్ల ప్రభుత్వ ఆస్తికి తీవ్ర నష్టం సంభవించింది.

రాత్రి 10.3 గంటకు మంటలు ప్రారంభమైనాయి.

ఆకాశాన్నంటుతున్న మంటలను ఆర్పడానికి సుమారు ఆరు అగ్నిమాపక ఇంజన్లు వినియోగిస్తున్నట్లు యు. ఎన్. ఐ విలేకరి తెలియజేశారు.

ఇదే భవనంలో రాష్ట్ర సమాచార శాఖ కేంద్ర కార్యాలయం కూడా ఉంది.

ప్రక్కనేవున్న సెయింట్ జోసెఫ్ స్టాండ్‌కు కూడా ప్రమాదం ఏర్పడింది. స్టాండ్‌లోని అమ్మకాలన్నింటిని నుపక్షిత ప్రాంతానికి తరలించారు.

ఈ ప్రమాదానికి కారణమేమిటో వెంటనే తెలియలేదు.

శ్రీ నాగిరెడ్డి విడుదలకు పార్టీ కేరళ కమిటీ విజ్ఞప్తి

కొట్టాయం, జనవరి 3— కమ్యూనిస్టు పక్షపాత రివల్యూషనరీ పార్టీ కేరళ కమిటీ ప్రముఖుడు జైలులోవున్న ఉగ్రవాద నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిని వెంటనే విడుదలచేయాలని కోరుతూ తీర్మానం చేసింది. శ్రీ రెడ్డిపై మోపిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని ఈ తీర్మానం అభ్యర్థిస్తున్నది.

శ్రీ రెడ్డి విడుదలకోసం ఆందోళన సాగించాలని ఈ కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

కడప ప్రభుత్వ ఆస్పత్రిలో ఒకని దారుణ హత్య

ముగ్గురు అజ్ఞాత వ్యక్తులు దాడిచేసి కత్తులతో పొడిచి చంపినట్లు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కడప జనవరి 3— ఇక్కడ ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలోని రెండవ నెంబరు సర్జికల్ వార్డులో చికిత్స పొందుతున్న శ్రీ తవ్వా చిన్నసుబ్బారెడ్డిని గత రాత్రి ముగ్గురు అజ్ఞాత వ్యక్తులు దారుణంగా హత్య చేశారు

ఈ వార్త తెలియగానే పట్టణంలోని ప్రజలు, ఆస్పత్రి సిబ్బంది దిగ్భ్రాంతి చెందారు.

ముగ్గురు అజ్ఞాత వ్యక్తులు మారణాయుధాలు ధరించి గురువారం రాత్రి సుమారు 7.30 గంటలకు ప్రభుత్వ ఆస్పత్రిలోని రెండవ నెంబరు సర్జికల్ వార్డులో ప్రవేశించి, చికిత్స పొందుతున్న కడప తాలూకా దువ్వలగుంట గ్రామానికి చెందిన శ్రీ తవ్వా చిన్న సుబ్బారెడ్డి వెంటతరిమి దాడుణంగా హత్య చేశారు.

శ్రీ రెడ్డి పొత్తికడుపులో దాదాపు పదునైన కత్తిపోట్లు వున్నట్లు తెలుస్తున్నది. ఆ సందర్భంలో వార్డులో వున్న రోగులు విస్మయులై ప్రేక్షకులుగా ఉండిపోయారు.

ఈ దారుణ సంఘటన జరిగినప్పుడు డ్యూటీలోవున్న వైద్యాధికారి స్టాఫ్ నర్సు, వార్డుబాయ్ అత్యవసరమైన కేసును చూడడానికి ఆ వార్డులోనుంచి వెళ్ళినట్లు తెలుస్తున్నది.

ఆ ముగ్గురు అజ్ఞాత వ్యక్తులు వార్డులో వార్డుకు కలిగిన వ్యక్తులు లేరని తెలుసుకుని సర్జికల్ వార్డులోకి ప్రవేశించి ఈ దారుణ హత్య చేసినట్లు తెలుస్తున్నది.

హత్యచేయబడిన శ్రీ సుబ్బారెడ్డి గత డిసెంబర్ 30 వ తేదీన అస్పత్రిలో చేరినట్లు మిగిలిన రోగులవల్ల తెలిసింది

ఆ ముగ్గురు వ్యక్తులు అతని బెడ్‌వద్దకు వెళ్ళి బెడ్ మీద వుండగానే రెండు పర్యాయాలు శ్రీ రెడ్డి వరండా గుండా రెగ్యులర్ వార్డులోకి వెళ్ళినవుడు ఆ ముగ్గురు అతనిని వెంబడించి, క్రిందపడవేసి మూడు నాలుగుసార్లు కత్తిపోట్లు పొడిచి చంపినట్లు తెలుస్తున్నది.

ఆసుపత్రి అధికారి ప్రకటన

వార్డులోగల మెడికల్ ఆఫీసరు, స్టాఫ్ నర్సు, వార్డుబాయ్ అత్యవసర ఆపరేషన్ నిమిత్తం థియేటర్‌లో వుండగా వార్డులో ఈ దుర్ఘటన జరిగినట్లు అనుమతి మూపరింటెండెంట్ డాక్టర్ టి. ఎస్. నరసింహారావు చెప్పారు.

పేషంట్ అరుపులు విన్నతరువాత ఆపరేషన్ థియేటర్‌నుంచి స్టాఫ్ నర్సు, డాక్టరు పరుగున వచ్చినట్లు, అప్పటికే 16వ నంబరు బెడ్డు సమీపంలో రక్తపు మడుగులో పడివున్నట్లు తెలుస్తున్నది. అయితే అప్పటికి ఆ హంతకులు మారణాయుధాలతో వార్డునుంచి బయటకు నడిచిపోతున్నట్లు తమ గొన్నారు.

డ్యూటీలోవున్న అనుమతి సిబ్బంది హంతకుల వెంటబడి పట్టుకొనడానికి విఫలయత్నంకన్న మరేమీ చేయలేక పోయినట్లు తెలుస్తున్నది.

ఈ దుర్ఘటన వార్త విన్నవెంటనే తాను అనుమతికి హుటాహుటిగా వచ్చి హతుని శవాన్ని చూచినట్లు, వెంటనే కడప పోలీసులకు సర్జికల్ రెండవ వార్డులో జరిగిన దుర్ఘటనను తెలియజేసినట్లు అనుమతి మూపరింటెండెంట్ చెప్పారు.

వేరొకరు పంపించిందిన రోగులను అనుమతిలో చేర్చుకొన్న తరువాత రెండవ సర్జికల్ వార్డులోకి చేర్చుకొంటారు కనుక, అటువంటి రోగులు వివిధ ప్రాంతాల నుంచి వస్తూవుంటారు కనుక అనుమతిలో వార్డులోఎల, బయట సాయుధ పోలీసుల గస్తీని ఏర్పాటు చేయవలసిందని జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సంఘటనను వైద్యశాఖ రైతెర్రరికు వెంటనే తెలియజేసినట్లు అనుమతి మూపరింటెండెంట్ పేర్కొన్నారు.

కడపన రాత్రి జరిగిన సంఘటనను చూస్తే పోలీసైనా, ఎస్పీయైనా, ఎవరికైనా అవకాశం వున్నదని తాను భావించినందువల్ల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రక్షణ చర్యలను పటిష్టం చేయడానికి తాను చర్యలు తైకొన్నట్లు డాక్టరి నరసింహారావు చెప్పారు.

ఈ ఆసుపత్రిలోనే బొట్ల పేషంట్ వార్డు సమీపంలో 1968లో కత్తితో ఒక వ్యక్తిని పొడిచిన సంఘటన జరిగింది.

దువలగుంట గ్రామంలో ఇటీవల మారణాయుధాలతో జరిగిన దొమ్మికి, రెండవ వార్డులో జరిగిన దుర్ఘటనకు దగ్గర సంబంధం వున్నట్లు చెప్పుకొంటున్నారు

ఇటీవల జరిగిన దొమ్మిలో టి. చిన్న సుబ్బారెడ్డి మరణించాడు. టి. ఓబులరెడ్డి, టి. ఏసుదాసులకు తుపాకి గాయాలు తగిలినాయి.

ఎన్నికల సర్దుబాట్లకు శివసేన ప్రయత్నాలు

బొంబాయి జనవరి 3— లోకసభ మధ్యంతర ఎన్నికలలో జనసంఘం, స్వతంత్ర పార్టీ శివసేనల మధ్య సీట్ల సర్దుబాట్లు చేసికొనే విషయమై రాయబారాలు జరుగుతున్నట్లు శివసేన అధినేత శ్రీ బాల్‌ఠాకరే మొన్న ఇక్కడ చెప్పారు.

తన పార్టీ జరిపిన సోమవారంలోగా విస్తృతంగా సంప్రదింపులు సాధ్యం కాలేదన్న విషయాన్ని ఆయన వ్యక్తపరచారు.

బొంబాయిలోని అయిదు స్థానాలతో సహా మహారాష్ట్రలో ఎనిమిది కంటె ఎక్కువ స్థానాలకు పోటీచేయాలని శివసేనఅభిలషిస్తున్నట్లు శ్రీ ఠాకరే చెప్పారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ జనవరి నాల్గవ తేదీన రాజ్యాంగ పార్లమెంటరీ వ్యవహారాల అధ్యయనసంస్థపైనూడు శాఖ ప్రారంభోత్సవం చేయనున్నట్లు బెంగళూరు వార్త.

రాజాజీ కామరాజ్‌లతో జనసంఘం నాయకుల చర్చలు

మద్రాసు, జనవరి 3— అఖిల భారత జనసంఘ్ కార్యదర్శి శ్రీ పి. పరమేశ్వరన్ తమిళనాడు జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. వాసుదేవన్ నేడిక్కడ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి రాజగోపాలాచారిని, ప్రతిపక్షం కాంగ్రెసు నాయకుడు శ్రీ కె కామరాజ్‌ను వారి నివాస గృహాల వద్ద విడివిడిగా కలుసుకున్నారు.

లోకసభ మధ్యంతరం ఎన్నికల విషయం తమిళనాడులో అధికార కాంగ్రెసు డి. ఎం. కె. కమ్యూనిస్టుపార్టీల "అపవిత్ర సంఘటనను ఓడించడానికి జాతీయ ప్రజాస్వామ్య పక్షాలు కలసికట్టుగా పనిచేయవలసిన అవసరం గురించి చర్చించినట్లు జనసంఘ్ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు.

స్థానాల సర్దుబాట్ల విషయంలోమా మధ్య లేకుండా ఉండాలని ఏడు పార్టీల ప్రజలకు వ్యక్తిగతంగా ఓటు చీలకుండా అరికట్టడానికి ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలని తర్కుల సందర్భంలో అంగీకరించినట్లు అప్రకటనలో తెలియ జేశారు.

శ్రీ కామరాజ్‌తో సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుని భేటీ

పరస్పర ఎన్నికల సర్దుబాట్లకు సిద్ధమని శ్రీ చిన్నాదురై వివరణ

మద్రాసు, జనవరి 3— తమిళనాడు సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. చిన్నాదురై నేడు ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకుని, లోకసభ ఎన్నికలలో పరస్పర ఎన్నికల సర్దుబాట్లకు తమ పార్టీ సంసిద్ధమని తెలియజేశారు.

తమకు విజయావకాశాలు వున్న స్థానాలలో తమ అభ్యర్థులను బలపర్చినట్లయితే మిగిలిన స్థానాలలో పాత కాంగ్రెసు అభ్యర్థులను తమ పార్టీ బలపర్చుతుందని తాను శ్రీ కామరాజ్‌కు చెప్పినట్లు శ్రీ చిన్నాదురై తరువాత విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

పరిశీలనకు ఎస్.ఎస్.పి అభ్యర్థుల జాబితాను ఇవ్వమని శ్రీ కామరాజ్ కోరినట్లు కూడా ఆయన చెప్పారు.

కామన్‌వెల్తు దేశాల న్యాయశాస్త్రవేత్తల సమావేశం

6 వ తేదీ నుంచి ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 3— న్యాయ జ్యోడీషియల్ వ్యవస్థలకు సంబంధించిన తమ ఉమ్మడి సమస్యలను గురించి చర్చించడానికి తమ అనుభవాలను పరస్పరంతెలియజేసుకొనడానికి కామన్‌వెల్తు దేశాలకు చెందిన ప్రముఖ జ్యూరిస్టులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాస్త్ర ఉపాధ్యాయులు వచ్చే జనవరి నుంచి ఇక్కడి సమావేశమౌతారు.

భారత న్యాయవాదుల సంఘం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. వారం రోజుల పాటు జరిగే ఈ సమావేశాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభిస్తారు.

సుమారు అయిదువేలమంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారని భావిస్తున్నారు

బీహార్ మాజీ ముఖ్యమంత్రి కొత్త కాంగ్రెసులో చేరిక

పాట్నా, జనవరి 3— బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సతీష్ ప్రసాద్‌సింగ్ పార్టీకి రాజీనామా ఇచ్చి అధికార కాంగ్రెసులో చేరినట్లు తెలుస్తున్నదని కోషీకేజ్ అధ్యక్షుడు శ్రీ బి. బి. మండల్ నేడు చెప్పారు.

శ్రీ సింగ్‌ను పాత్ర ప్రాతిమిక సభ్యత్వం నుంచి తొలగించినట్లు శ్రీ మండల్ విలేకరులకు చెప్పారు.

నూజివీడు, జనవరి 3— నూజివీడు ధర్మా అప్పారావు కాలేజి లెక్చరర్ శ్రీ టి. నరసింహమూర్తి, గత ఎనిమిది మాసాల నుంచి అధ్యాపకులకు జీతాలు యివ్వనందుకు నిరసన సూచకంగా, జనవరి నాల్గవ తేదీ నుంచి ఆమరణ నిరాహారదీక్ష వూనడానికి నిర్ణయించాడు.

యు.పి., బీహార్‌లలో 100 స్థానాలు

తమ పార్టీ గెలుచుకోగలదని జనసంఘ్ పార్లమెంటరీ బోర్డు ఆశాభావం

న్యూఢిల్లీ జనవరి 3— ఇతర పార్టీలతో పద్దుబాట్లతో సంబంధం లేకుండా ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోని మొత్తం 138 లోకసభ స్థానాలలోను 100 స్థానాలు తమ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని జనసంఘ్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు తెలియజేసింది.

వివిధ రాష్ట్రాలలో పార్టీ విజయావకాశాలను గురించి బోర్డు ప్రాతమిక చర్చలు పూర్తి చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని 85 స్థానాలలో 60 స్థానాలను బీహార్‌లో 53 స్థానాలలో 40 స్థానాలను తమ పార్టీ గెలవడానికి మంచి అవకాశాలు ఉన్నాయని బోర్డు భావించింది.

రాజస్థాన్‌లో 12, గుజరాత్‌లో 8, ఒరిస్సాలో 2, మైసూరులో 8, ఆంధ్రప్రదేశ్‌లో 12, తమిళనాడులో 4, కేరళలో 4, స్థానాలలో తమ పార్టీ గెలవడానికి అవకాశాలు ఉన్నట్లు కూడా బోర్డు భావించింది.

యు. పి. అసెంబ్లీ సభ్యుల బెదరింపు

ఉపాధ్యాయుల కోర్కెలు నెరవేర్చకపోతే ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరణ

లక్నో, జనవరి 3—జనవరి అయిదవ తేదీలోపల ప్రభుత్వ జవాబు రాకపోతే ఉపాధ్యాయులకు చేతనాలు చేర్చి స్తామని ప్రకటించకపోయినట్లయితే, ఉత్తరప్రదేశ్ విధాన సభకు చెందిన 20 మంది సభ్యులు శ్రీ టి. ఎస్. సింగ్ నాయకత్వాన ఉన్న సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుంటామని నేడు బెదిరించారు.

భారతీయ క్రాంతిదళ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ డి.పి. బొర్కాటియా నాయకత్వాన ఆ 20 మంది సభ్యులు నేడు బెదిరింపు లేఖను శ్రీ టి.ఎస్. సింగ్‌కు అందజేశారు.

ఎస్. పి. డి ప్రభుత్వం గమక ఉపాధ్యాయుల వ్యాయామైన కోర్కెలను అంగీకరించకపోయినట్లయితే, దాదాపు మంచి కాను రాజీనామా చేస్తామని శ్రీ బొర్కా (గానన సభ్యుడు) ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆ లేఖపై సంతకాలు చేసినవారిలో ఎస్. ఎస్. పి., జనసంఘ్‌కు చెందిన శాసన సభ్యులు, కొంతమంది ఇండిపెండెంట్లు ఉన్నారని ఆ ప్రకటనలో తెలియజేశారు.

కమిళనాడు నాన్-గజెటెడ్ ఉద్యోగుల యూనియన్ రెండవ వేతనాల సంఘం సిఫారసులను అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసికొన్న నిర్ణయంవల్ల హర్షం ప్రకటించినట్లు మద్రాసువార్త.

ఫ్రంట్‌లో బి. కె. డి. స్వతంత్రుల చేరిక

శ్రీ నిజలింగప్ప, బాజ్‌పాయ్, రాజ్‌నారాయణ్‌ల ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 3— కొత్త కాంగ్రెసు వచ్చే ఎన్నికలలో ఓడించేందుకు ఎన్నికల సర్దుబాట్లను. ప్రధానంగా ఎర్పడడానికి మూడు ప్రజాస్వామిక పక్షాలు నేడిక్కడ తీసుకున్న నిర్ణయంపై ఎత్తికల వారితో పాత కాంగ్రెసు, జనసంఘ్ ఎస్. ఎస్. పి నాయకులు ఘట్టాలుతో తమతో బి కె డి; స్వతంత్ర పార్టీలవేతులు కలసాగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ప్రధాన నాయకులు రేపు బి కె. డి నాయకుడు శ్రీ చరణ్ సింగ్‌తో చర్చలు జరుపనున్నారని, ఈ సమయంలో బి కె డి, సహకరించగలదని ఇందిరా కాంగ్రెసును అధికారంనుంచి తొలగించడంలో అది తన పాత్రపోషించగలదని విశ్వసిస్తున్నారని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు.

శ్రీ మసానీ ప్రకటనపై శ్రీ నిజలింగప్ప వివరణ

కవిన కార్యక్రమంపై అధారపడే సంయుక్త ప్రధాన ఎన్నికలవిషయమై ఎన్నడు నిర్ణయక నిర్ణయం తీసుకోవలసిన, పాత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ మసానీ ప్రకటనను ఖండిస్తూ చెప్పారు.

ఎన్నికల పట్ల అవగాహన కుదిరినవలసిన తరుణం అలాటి కార్యక్రమంపై చర్చలు జరుపవలసినది మాత్రమే తాము చెప్పామని శ్రీ నిజలింగప్ప అన్నారు. ఇప్పటికైనా ఈ చర్చలకు అభ్యంతరం లేదన్నారు.

ఒప్పందం కుదిరిన పద్ధతి

శ్రీ మసాని రాత్రి 8.45 గంటలకు చర్చల నుంచి బయటికి వచ్చేసినపుడు ఎన్నికల పద్ధతుల్లో ప్రయత్నం విఫలమైనదే కనిపించింది.

శ్రీ మసాని అటు సమావేశం నుంచి వెళ్ళిరోనే, శ్రీ నిజలింగప్ప పత్రికల వారితో మాట్లాడుతూ. ఈ రాత్రికి ఎట్టి ప్రకటన వెలువడదని చెప్పాడు. శ్రీ నిజలింగప్ప ఈ మాటఅన్నారో లేదో, అప్పుడే అందాలా నుంచి రాజధానికి చేరుకున్న శ్రీ వాజ్‌పాయ్ శ్రీ నిజలింగప్ప ఇచ్చ సమావేశం స్థలంకు చేరుకున్నారు.

అప్పుడు ఆ క్షణంలో చర్చలు ఆకస్మికంగా మరొక మలుపు తిరిగాయి తుది చర్చలను వాయిదా వేయవచ్చని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ రామసుబ్రహ్మణ్యంగారు గట్టిగా పట్టుబట్టారు. అయితే ప్రధాన ఎన్నికల పట్టు లాంఛనంగా ఈ రాత్రికే ప్రకటన చేయాలని ఆయన కోరారు.

ఈ ప్రధానలో ఎస్ ఎస్.పి. చేరినందున, ఇక ఈ ప్రధానను మించిన పక్షం కూడ మిగా మాత్రమే ఇకపుడు చిత్రించడానికి అవకాశం లేదనిన ఇది ఒక రాజకీయమైన లాభంగానే పాత కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

కొత్త కాంగ్రెస్ వర్గాల వాఖ్య

కొత్త కాంగ్రెస్ వర్గాలో, ప్రధాన ఏర్పాటువల్ల ఎట్టి విస్మయం కలుగలేదు. ఒక అభిప్రాయపడ్డారు.

తెలంగాణాకు కొత్త హామీలు

త్వరలో కొత్త కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానిస్తుందట

హైదరాబాద్, జనవరి 3— లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరిగడానికిముందే, కొత్తగా హామీలు ప్రకటించుతూ తెలంగాణా సమస్యపై కొత్త కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానం చేయనున్నదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ తీర్మానంలో తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి, ప్రాంతం ప్రజల కోర్కెలను తీర్చేందుకు స్థూలమైన ప్రతిపాదనలు వుండవచ్చునని తెలుస్తున్నది.

"దారిద్ర్య నిర్మూలనకు ఇది సదవకాశం"

మధ్యంతరం ఎన్నికలపై శ్రీ చవాన్ సమర్థన

కరోలి (తూర్పు పశ్చిమ) జనవరి 3— దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం తలపెట్టిన పథకాల కార్యక్రమాన్ని అమలుపరచడానికి ప్రజల నుంచి కొత్త ఆదేశం పొందడానికి మధ్యంతరం ఎన్నికలు మంచి అవకాశం అని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ మొన్న ఇక్కడ చెప్పారు.

కార్యక్రమం అమలులో అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయని, అందువల్లనే అత్యుత్తమ నాయకత్వమైన దేశ ప్రజల సర్వసత్తాకరం తమకు విశ్వాసమున్నదని ఆయన తన నియోజకవర్గం కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

జమ్మూ — కాశ్మీర్‌లో ఎన్నికల ఏర్పాట్లు

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌తో ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 3— శ్రీ అబ్దుల్లా అనుకూల ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్‌బేగ్, కార్యదర్శి శ్రీ జి. ఎం. షా నేడిక్కడ చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మను కలుసుకుని, జమ్మూ-కాశ్మీర్‌లో ఎన్నికల ఏర్పాట్లను గురించి చర్చలు జరిపారు

కవిన కార్యక్రమానికి కట్టుబడి పార్టీకి "బలమైన ఏర్పాటు"గా వారు దీనికి పేర్కొన్నారు. ఈ ప్రధాన, ప్రభుత్వ ప్రధానకి ఎన్నికల్లో సహకారం చూపలేదని వారు అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

టెండరు నోటీసు

నెం. 25694. D3-60-1 Dt. 29-12-70.

సీలువేసిన టెండర్లు ఈ క్రింద పేర్కొనబడిన పనికి ప్రస్తుతి చెందిన కంపెనీలవారి నుండి రహదార్లు మరియు భవనముల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి ఆఫీసులందు 29-1-71 మధ్యాహ్నం 3-00 గంటలవరకు తీసుకొనబడును. మరియు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	ప్రదేశం ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము ఎవరి పాత్రకు అమ తట్టవలసినది	టెండరు పెయ్యాలు జరిగు అమ్మకపు పన్నుతోసహా	పని పూర్తి చేయు కాలము
1)	ఇండియన్ స్టాండర్డ్సు స్పెసిఫికేషన్ నెం. 226/62 ప్రకారము తయారు చేయబడిన Meld Steel Rods ఈ క్రింద సూచింపబడిన పైజాలలో సరఫరా చేయుటకు	రూ. 5 000/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు డి. (ఆర్. అండ్ బి) నాగార్జున బిల్డింగ్ అమ, శ్రీకాకుళం	రూ. 25-75	ఒక మాసము
	ఎ) 10 మిల్లిమీటర్ల వ్యాసముగల		M S rods- 7 మెట్రిక్ టన్నులు		
	బి) 12 మిల్లిమీటర్ల వ్యాసముగల		M. S. rods- 9 మెట్రిక్ టన్నులు.		
	సి) 16 మిల్లిమీటర్ల వ్యాసముగల		M S. rods- 6 మెట్రిక్ టన్నులు.		
	డి) 20 మిల్లిమీటర్ల వ్యాసముగల		M. S rods- 31 మెట్రిక్ టన్నులు.		
	ఇ) 25 మిల్లిమీటర్ల వ్యాసముగల		M. S. rods- 22 మెట్రిక్ టన్నులు.		
	ఎఫ్) 28 మిల్లిమీటర్ల వ్యాసముగల		M S rods- 22 మెట్రిక్ టన్నులు.		
	జి) 32 మిల్లిమీటర్ల వ్యాసముగల		M S rods- 45 మెట్రిక్ టన్నులు.		

టెండరు ఫారములకొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు డి (ఆర్ అండ్ బి) కాకినాడ సర్కిలు కాకినాడవారికి టెండరు పెయ్యాలు జరిగు Mi Other Remittances. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు డి (ఆర్ అండ్ బి). నాగార్జున బిల్డింగ్ శ్రీకాకుళం వారి ఎకౌంటులో చెల్లించిన పక్షంతో జనవరి 20-1-71 సాయంత్రము 5-00 గంటల లోపున చేరునట్లు పంపవలయును.

టెండరు ఫారములు 21-1-71 తేదీ నుండి 25-1-71 తేదీ వరకు యివ్వబడును.

టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడవు. అందువలన కంట్రాక్టర్లు టెండరు ఫారములను ఈ ఆఫీసునుండి తీసుకొనవలయును.

సం॥ సయ్యద్ బుద్దా మొహియుద్దీన్
మూపరింటెండింగు ఇంజనీరు (ఆర్. అండ్ బి.)
కాకినాడ సర్కిలు, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

ఆపరేషన్ డివిజన్, నల్గొండ

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు ప్రతి అయిటమునకు విడివిడిగా 8-1-1971 తేదీ మధ్యాహ్నం గం 3.00 లోగా యీ ఆఫీసుకు చేరునట్లుగా దిగువ పట్టికలో పేర్కొనబడిన టెండర్లు 8-1-1971 తేదీ గం 16.00 లకు హాజరుకాగోరి అన్నిటికి హాజరైన టెండరుదార్ల లేదా వారిచే అధికారం పొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

క్ర. నెం.	పనియొక్క వివరము	స్పెసిఫికేషన్ నెంబరు	కంట్రాక్టు మొత్తము	ఎర్నెస్టు మనీ డిపాజిట్	పని పూర్తి చేయు కాలము	టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు
			రు.	రు.		
1)	సూర్యాపేట పెంటయవద్ద 24' పొడవు గల ఆర్. సి. సి. బోర్స్ తయారీ	12/70-71	25,000/.	625/-	2 నెలలు	5-20
2)	సూర్యాపేట పెంటయవద్ద 27' పొడవు గల ఆర్. సి. సి. బోర్స్ తయారీ	13/70-71	25 000/.	625/-	-డిటో-	-20
3)	ఆలేరు పెంటయవద్ద 24' పొడవు గల ఆర్. సి సి బోర్స్ తయారీ	14/70-71	25,000/.	625/-	-డిటో-	5-20
4)	ఆలేరు పెంటయవద్ద 27' పొడవు గల ఆర్. సి సి. బోర్స్ తయారీ	15/70-71	25,000/.	625/-	-డిటో-	5-20

కొటేషనులు దాఖలుచేయుటకుగాను టెండరు స్పెసిఫికేషన్ల కాపీలకు-ప్రతి స్పెసిఫికేషనుకు రు 5.20 (పేమెంటుతో సహా) పనిచేయగలవి. లేదా డిప్యూటి చీఫ్ అక్కౌంటెంట్/సప్లయిదారు ఆఫీసు ఆఫ్ ది డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, ఆపరేషన్, నల్గొండ వారిపేర డిమాండు డ్రాఫ్టుగాని. లేదా పోస్టలు ఆర్డరుగాని తీసుకొని పంపి, దిగువ సంతకముదారుని ఆఫీసునుండి టెండరు స్పెసిఫికేషన్ల కాపీలు పొందవచ్చును.

టెండరు స్పెసిఫికేషనుల ఖరీదుగా చెల్లించిన సొమ్ము ఎటువంటి పరిస్థితులలోను వాపసుచేయబడదు. టెండరుదార్లు లేదా టెండరు స్పెసిఫికేషనులు పొంద

కర్నూలు పట్టణం అభివృద్ధికి 250 వేలు

ఖర్చుకు మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, జనవరి 4 —

పట్టణంలో మురికి కాల్వల త్రవ్వకం రహదార్ల అభివృద్ధి, ఆరోగ్య సదుపాయాలను సమకూర్చడానికి మునిసిపల్ కౌన్సిల్ వారు రెండున్నర లక్షల రూపాయలను ఖర్చుపెట్టవలెనని నిర్ణయించారు.

పురపాలక సంఘం సాధారణ సమావేశం మొన్న చైర్మన్ శ్రీ కె. రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగింది.

వచ్చే ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి కర్నూలు పట్టణంలోని ఇరుకు వీధులను విశాలపరచుటకు అమలు పరచేదానికి గురించి ప్రత్యేక ఉపాధ్యాయిని నియమించడానికి ఈ కింది వారితో ఉప సంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు ఎస్. హనుమిద్లాలవారిపేట, కె. మన్నహన్నాన్, ఎస్. రామలింగయ్య, అహమ్మద్ రసూల్, శ్రీమతి వై. వి. శేషమ్మ, శ్రీమతి ఎస్. వెంకటలక్ష్మమ్మ.

పౌరసంఘం

కర్నూలు జనవరి 4 — మొన్న పట్టణ పౌర సంఘంవారు సమావేశమయి కర్నూలు పట్టణంలోని ముఖ్య వీధులను విశాలం చేయవలెనని కోరుతూ తీర్మానించారు.

"విరోధ" ఉత్సవం

కర్నూలు జనవరి 4—"విరోధ" సంవత్సరానికి ఇటీవల జిల్లా పరిషత్తు హాలులో జిల్లా కలెక్టరు శ్రీ కె. జయధారరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. డాక్టరు కె. శ్రీనివాసరెడ్డి సభకు అధ్యక్షత వహించారు జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ కె. రామయ్య స్వాగతం పలికారు.

డాక్టరు శ్రీనివాసులు వందన సమర్పణం చేశారు

జిల్లా కుటుంబ నియంత్రణ మాస ఉద్యోగస్థులు శ్రీ బి. ఈశ్వరరెడ్డి ఇమారి కె.ఎన్. అప్పుపూర్ గ్రామాలలో దళసభ్రత ప్రదర్శనల ద్వారా ప్రచారం చేస్తున్నారు

న్యాయవాదుల సంఘం

కర్నూలు జనవరి 4 మొన్న పట్టణ న్యాయవాదుల సంఘానికి నూతన కార్యవర్గంగా ఈ కింది వారిని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ ఆర్. వి. సుబ్బయ్య
ఉపాధ్యక్షులు: కె. వెంకటరమణ
ఎమ్. ఎలీస్ అహ్మద్.

ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. మన్నహన్నాన్ సహాయ కార్యదర్శి: శ్రీ వి. మంత్రహన్నాన్.

సభ్యులు: సర్వశ్రీ వి. జానకీరామారావు, ఎం. రామకృష్ణారెడ్డి డి. వి. సుబ్బన్న, ఎమ్. ఇ. ఆగస్టిన్ వి. శ్రీనాథ్

లైబ్రేరియన్: శ్రీ చంద్రశేఖర్ కలకూరు

గృహ వసతి సమితి

కర్నూలు, జనవరి 4— ఆంధ్రప్రదేశ్ సహకార గృహ వసతి సమితి డైరెక్టర్లుగా ఈ కింది వారిని ఇటీవల నియమించారు:

అధ్యక్షులు శ్రీ ఎ. విశ్వనాథరావు, వైస్ చైర్మన్: శ్రీ కంకరపి.

డైరెక్టర్లు: సర్వశ్రీ ఎం. ఎ. రెడ్డి, మంత్రహన్నాచేశ్వరరావు డాక్టరు ఎల్. వింధ్యవాసి ఎ. మన్నహన్నాన్ పాలాది రామయ్య ఎ. ఆర్. కె. ఎర్రయహంతడ్డాది రూపకరణ్ షౌకత్ హుసేన్ యు. రామారావు, ఎం. సత్యనారాయణ కె. కృష్ణారావు, వి. వరదనీహారెడ్డి టౌను ప్లానింగ్ డైరెక్టరు సహకార రిజిస్ట్రారు: ఎం. ఎస్. హనుమంతరావు

వీరు మూడు సంవత్సరాలకాలంపాటు ఈ పదవులలో వుంటారు

సాహితీ సదస్సు

కర్నూలు జనవరి 4— స్థానిక సాహితీ సదస్సు ఆధ్వర్యాన ఇటీవల మునిసిపల్ హైస్కూలులో సాహిత్యగోష్ఠి డాక్టరు వి. వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. తరువాత వ్యాసకర్త ఎం. రాజారావు "దర్శనాలంకార్" "దర్శనాలంకార సౌందర్యభావం" శ్రీ మండలిక వేంకటకృష్ణ గుండెపోటుతో గతనెల 23వ తేదీన ఇక్కడి తమ స్వగృహంలో కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు. భార్య, కుమారులు వున్నారు.

జిల్లాలవారీ మూడు నెలల కొకసారి నివేదికలు

బ్యాంకులవారికి గుంటూరు జిల్లా కలెక్టరు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, జనవరి 4 — ప్రస్తుతపు వార్షిక నివేదికలకాక ప్రతిమాసానికో లేక మూడు నెలకొకసారియైనా జిల్లాల వారిగా ప్రతి బ్యాంకివారు వారి కార్యక్రమాలను క్షుణ్ణంగా ఎప్పటికప్పుడు ఎ బ్యాంకి వారు ఎంతమంది రైతులకు, పరిశ్రమవారులకు ఇతరులకు ఏ విధంగా సహాయపడుతున్నది ఎంతమంది ఎ తరగతివారికి సహాయపడినది తెలియజేయవలెనని అందువల్ల జిల్లాలలోని ప్రజలకు, బ్యాంకులకు, అధికారులకు మధ్య సదవగాహనం పెరుగుటంద్వారా పెరగవలసిన ఋణాలు బ్యాంకుల డిపాజిట్లు కూడా పెరగవలసి గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మొన్న ఉండవల్లిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన గుంటూరు సెంట్రల్ బ్యాంకు ఏజెంటు శ్రీ వి. ఆర్. కృష్ణన్ ప్రసంగిస్తూ ఎక్కడో ఉన్న రోజువారీ లావాదేవీలన్నిటిని బ్యాంకిద్వారానే జరుపుకొనే అలవాటు కావలెనన్నారు.

బాపట్ల సెంట్రల్ బ్యాంకు ఏజెంటు శ్రీ రత్నం కామేశ్వరరావు మాటాడుతూ గ్రామీణ ప్రజాధనం సత్వరమే బ్యాంకింగ్ అలవాటు చేసికోవలెనని కోరారు

సంబాయితి సర్పంచ్ శ్రీ షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఈ బ్యాంకి నన్నకాదు సర్వజనుల వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగపడవలెనని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ అంకకళాశాల నాటక పోటీలు

"గాలివాన" నాటకానికి ప్రథమ బహుమతి

వాల్తేరు, జనవరి 4 — ఆంధ్ర యూనివర్శిటీ నాటక సంఘం ఇటీవల ఇక్కడ అయిదు రోజులపాటు నిర్వహించిన అంతర్ కళాశాల విద్యార్థుల నాటక పోటీలలో విజయనగరం ఎ. అండ్ ఆర్. సి. వి. ఆర్ట్ కాలేజి విద్యార్థులు ప్రదర్శించిన 'గాలివాన' నాటకాన్ని ఉత్తమ నాటకంగా నిర్ణయించారు గాలివాన నాటకంలో రామయ్య పాత్ర నిర్వహించిన శ్రీ ఏ. రామప్రసాదరావును ఉత్తమ నటునిగాను అదే నాటకంలో మందిరి పాత్ర నిర్వహించిన కుమారిడి పద్మిని ఉత్తమ నటిగాను మాతృశ్రీ నాటకంలో సుమంత్ర శ్రీ పాత్రను నిర్వహించిన శ్రీ కె. ఆర్. ఎ. పి. హనుమను శ్రీ పాత్రను ఉత్తమ స్థాయిలోను నిర్వహించిన పురుష నటునిగాను, దొంగ వీరుడు నాటకంలో మారిళ పాత్రను నిర్వహించిన శ్రీ మాదిశెట్టి కృష్ణను ఉత్తమ సహాయ నటునిగాను గాలివాన నాటక దర్శకుడు శ్రీ ఎస్. టి. కె. రాధా కృష్ణమాచార్యను ఉత్తమ దర్శకునిగా నిర్ణయించి వీరందరు బహుమతులకు అర్హులైనట్లు ప్రకటించారు.

"పట్టాలు తప్పిన బండి" నాటకంలో ప్రహసనం రాసిన హేమ పాత్రధారులు శ్రీయుతులు ఆర్. వి. ఎస్. మోహన్ ప్రసాద్, ఎం. ఎస్. కమలాకర్, దొంగవీరుడు నాటకంలో రామబ్రహ్మం పాత్రధారి శ్రీ వి. ఎస్. ప్రకాశరావు కత్తిమీద కత్తి నాటకంలో కంకరయ్య పాత్రధారి శ్రీ వి. కోటేశ్వరరావు గాలివాన నాటకంలో నాగభూషణం పాత్రధారి శ్రీ పి. ఎ. రమేష్ బాబులకు ప్రత్యేక బహుమతులు యివ్వడానికి నిర్ణయించారు.

గుడివాడలో రమణ మహర్షి జయంతి

10, 11 వ తేదీలలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జనవరి 4— శ్రీ రమణ మహర్షి జయంత్యుత్సవాలు 10 11 వ తేదీలలో ఇక్కడి శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో పెద్దఎత్తున జరుపడానికి సర్వాహాలు జరుగుతున్నాయి

శ్రీయుతులు శ్రీ కృష్ణమిశ్రా, కుప్పా లక్ష్మీనరసయ్య, పండితారాధ్యుల నాగేశ్వరరావు, తూములూరి లక్ష్మీనారాయణ, రేవాల లక్ష్మీనరసారెడ్డి రామతీర్థ స్వామి మొదలైన ప్రముఖులు ప్రసంగిస్తారు

ఆంధ్రప్రదేశ్ అంతటనుండి భక్తులు ఈ ఉత్సవాలకు హాజరవుతున్నారని శ్రీ ఎం. ఆర్. నాగేశ్వరరావు తెలియజేశారు.

కాకినాడలో కవితాగోష్ఠి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ జనవరి 4 — పంచదశి బాలా పరిణామలో రచయితలు, కవులు తమ గురుతర కార్యక్రమాలను స్మరించి తరచుగా ఇక్కడ నూతన సంవత్సరం సందర్భంగా ఎర్పాటయిన సాహిత్య సదస్సుకు అధ్యక్షత వహిస్తూ ప్రముఖ తెలుగుకవి శ్రీ జ్ఞానానంద కవి అభిప్రాయపడినారు.

పలువురు కవులు, సాహితీ సమాజ్య, పలువురు అధ్యక్షత జరిగిన సదస్సులో శ్రీ పోలంకి అనంతపద్మనాభశాస్త్రి సదస్సులకు స్వాగతం పలికారు.

సర్వశ్రీ వడమూడి రాధాకృష్ణమూర్తి, పురాణపండ లక్ష్మీనరసింహం, మారిశెట్ల శేషవరావు, పాలిన నారాయణరావు రింగు శిల్పి శర్మ, వడ్డిమూడి బాబూ రాజేంద్ర ప్రసాద్, పోలంకి సూర్యనారాయణ శర్మ ప్రభృతులు దేశ ప్రగతిని వాంఛించే తమ కవితా రచనలను గానంచేశారు.

శ్రీ అల్లంరాజు సత్యనారాయణరావు తెనిటి విందు పలికారు

ఏలూరు, జనవరి 4— "శాస్త్రజ్ఞానకళ" "దర్శనాలంకార్". "కర్మవేదాంత సౌన్నత్యభావం" శ్రీ మండలిక వేంకటకృష్ణ గుండెపోటుతో గతనెల 23వ తేదీన ఇక్కడి తమ స్వగృహంలో కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు. భార్య, కుమారులు వున్నారు.



నందిగామ సమీపంలో కీసర వంతెనవద్ద జరిగిన లారీ ప్రమాదం

అప్పికట్లలో బౌద్ధ సదస్సు

వచ్చే మే 9, 10 వ తేదీలలో నిర్వహించడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి జనవరి 4 — మొన్న గుంటూరు జిల్లా అప్పికట్లలో శ్రీ కుర్రా వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ప్రముఖుల సమావేశంలో వచ్చేమేనెల తొమ్మిది పదవ తేదీలలో విస్తృత ప్రాతిపదికపై అప్పికట్లలో బౌద్ధ సదస్సును నిర్వహించవలెనని నిర్ణయించారు.

రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో శ్రీయుతులు కాసిరెడ్డి దురా పదా శివేశ్వరప్రసాద్, డుగ్గిరాల బలరామకృష్ణయ్య, గోగినేని నరసింహులు పాల్గొనవలెనని తీర్మానించారు.

ఈ సందర్భంగా ప్రముఖ పరిశోధకులు, పరిశీలకులు రచనలతో కూడిన ప్రత్యేక సంచికను వెలువరించవలెనని నిర్ణయిస్తూ ఇందుకు శ్రీ అడ్డుమిల్లి పూర్ణచంద్రరావు శ్రీ ఏడుమూరి అచ్యుతరామ్ గార్లను సంపాదకులుగా నియమించారు.

సదస్సు నిర్వహణకై ఆహ్వానసంఘాన్ని ఏర్పాటు చేయడానికి శ్రీయుతులు కుర్రా వెంకట సుబ్బారావు, కసిరాజు. ఎ. జి. కె. రావనికాన కేంద్రం ప్రధాన కార్యదర్శి గురిజాల వీరభద్రయ్య కొగిండి నరసింహారావుగార్లను కన్వీనర్లుగా నియమించారు

సదస్సును జయప్రదం చేయడానికి తొడ్పడవలసినంగా వీరు విజ్ఞప్తిచేస్తున్నారు.

శ్రీ కొలసాని శ్రీనివాసరావు వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

కొణకంచి హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

కొణకంచి, జనవరి 4— చిరంజీవి పొట్టూరి సుధాకర్ అనబడ్డాడు గతమార్చిలో కృష్ణాజిల్లా కొణకంచిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్లాస్ ఎక్జిక్ పరీక్షకు హాజరయినాడు

ఇందు కృష్ణాజిల్లా పరిషత్తు హైస్కూళ్ల పర్వ ప్రథముడుగా నిల్చినట్లు పరిషత్తు వెలువరించిన కొత్తలెండరులవల్ల తెలిసినది. ఆరు వందల మార్కులకు ఇతనికి 491 మార్కులు వచ్చాయి ఇతని తల్లిదండ్రులు కొణకంచి హైస్కూల్‌లో ఉపాధ్యాయులు.

తెనాలిలో శ్రీ పి. వి. సుబ్బారావు మృతికి సంతాపం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి జనవరి 4— ప్రముఖ న్యాయవాది సుప్రసిద్ధ రాడికలిస్టు శ్రీ పదూరి వెంకట సుబ్బారావు మృతికి సంతాప సూచకంగా పట్టణ హ్యూమనిస్టు ఉద్యమ సమితి అధ్యక్షుడు శ్రీ కె. కె. వర్కింగ్ హోంలో ఇటీవల శ్రీ రామినేని అన్నపూర్ణయ్య అధ్యక్షతన సభ జరిగినది.

సన్నివేశం శ్రీ గురిజాల వీరరాఘవయ్య స్వాగతం పలికారు

సభలో వి. ఎస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనరసారావు, శ్రీయుతులు మేకా సూర్యనారాయణ, మేకా భద్రకాంత్, పదూరి అచ్యుతరామ్, కొడ్డం సాంబు తుంబు పరమాణయ్య మొదలయినవారు ప్రసంగిస్తూ, శ్రీ వి. వి. సుబ్బారావు ఎం ఎస్. రామకోటి శేషయ్య, రాడికల్ పార్టీ లో పని చేశారని, మంచి రచయిత, కవితకులని, ఆయన మరణం ఉద్యమానికి పెద్ద దెబ్బ అని అన్నారు.

సంతాపం

గుంటూరుకు చెందిన సుప్రసిద్ధ న్యాయవాది, సంస్థా కాంగ్రెసు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భీమిరెడ్డి సుబ్బారెడ్డి వి. డి. సంతాప ప్రకటన చేస్తూ, శ్రీ వి. వి. సుబ్బారావు మృతి అతని బంధువులకు విచారకరమైనదనీ, అయిన మంచి స్నేహశీలురని, మేధావి అని, మనం ఒక మంచి హేతువాదిని కోల్పోయామని తమ తీవ్రమైన విచారాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ గోరా గోష్ఠి

తెనాలి జనవరి 4— మొన్న ఇక్కడి కసిరాజు ఎ. జి. కె. రావనికాన కేంద్రం ఆధ్వర్యాన రెడ్క్రాస్ హాలులో సభ జరిగినది. డాక్టరు వెంపటి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు

శ్రీ గోరా తాము బోసవిలు జరిగిన హ్యూమనిస్టు ఎథిక్స్ మహాసభకు వెళ్ళిన సందర్భంగా కర్మని ప్రాన్సు, ఇంగ్లండు, ఆస్ట్రేలియా మొదలయిన దేశాలలో తమ పర్యటనానుభవాలను సభలో వివరించారు.

సభలో వి. ఎస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనారాయణ కూడా మాటాడారు.

శ్రీ పదూరి అచ్యుతరామ్ కొలుకి స్వాగతం పలికారు.

శ్రీ మేకా సూర్యనారాయణ వందన సమర్పణం చేశారు.

అంతకుముందు ఎ. జి. కె. ఇంట్లో సదస్సు రాడికల్ హ్యూమనిస్టుల సమ్మేళనం శ్రీ మోపర్తి రమణయ్య అధ్యక్షతన జరిగినది. శ్రీ గోరా హ్యూమనిస్టు ఉద్యమం గురించి వివరించారు.

శ్రీయుతులు గురజాల వీరరాఘవయ్య, వి. అచ్యుతరామ్, మేకా భద్రకాంత్, తన్నెటి గంటి జగ్గయ్య మొదలయినవారు తర్వాతలో పాల్గొన్నారు.

ఒంగోలులో పొగాకు ఉత్పత్తిదారుల సంఘం కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జనవరి 4— మొన్న ఒంగోలు గోదాముల్లో పొగాకు రైతుల సంఘం కార్యవర్గ ఎన్నికలలో ఈ కింది వారు ఎన్నికయారు.

అధ్యక్షులు: పోదుల కోటిరెడ్డి ఉపాధ్యక్షులు: శ్రీ గోరంట్ల రామకృష్ణయ్య కార్యదర్శి: చుంచు రేమయ్య, సహాయ కార్యదర్శులు శ్రీ గోరంట్ల పాపారావు, శ్రీ ఎర్రంనేని వెంకట సుబ్బయ్య. కోశాధికారి మండవ వెంకట సుబ్బయ్య.

కాకినాడలో పాత కాంగ్రెసు జిల్లా కార్యాలయం

హైదరాబాద్, జనవరి 4— తూర్పు గోదావరి జిల్లా పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎలిటి సత్యరాజు ప్రారంభోత్సవం చేశారు.

చక్కెర వేతన సంఘ సిఫార్సులు

అమలుకై లక్ష్మీపురం కార్మిక సంఘం విజ్ఞప్తి

లక్ష్మీపురం జనవరి 4— మొన్న ఇక్కడి ఉల్లపల్లి సూగర్స్ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగినది.

చక్కెర పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు 1966 నుండి ప్రాతిపదికన వర్తిస్తున్న ఉల్లపల్లి సూగర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రిజిస్టర్ చేయబడినదిగా మేనేజ్‌మెంటును కోరుతూ ఎకగ్రీవంగా తీర్మానించారు.

రెండవ చక్కెర వేతన సంఘం సిఫారసులను గత అక్టోబరు 17 వ తేదిన హైదరాబాద్‌లో జరిగిన త్రైపాక్షిక ఒడంబడికల నవలంబించి అమలుపరచి, 1969 నవంబరు నుండి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించవలసినదిగా కోరుతూ కూడా వీరు తీర్మానించారు.

1969-70 లో బోనసులు కార్మికులందరికి 20 శాతం చొప్పున సంక్రాంతి పండుగ కొరకు చెల్లించవలసినదిగా వీరు కోరారు.

యూనియన్‌తో సంప్రతించి మాత్రమే ఛాండింగ్ ఆర్డర్సును అమలుపరచవలసిన కంపెనీ లోపల ఆఫ్ రైట్ రిక్రూట్స్ యూనియన్ ప్రతినిధి స్థానం కల్పించవలెనని రిక్రిస్టర్డ్ మరియు కాంట్రాక్టు కార్మికులకు పద్యులలో ఒకరికి ఉద్యోగ వసతి కల్పించవలెనని కూడా వారు అర్థించారు.

కొవ్వలిలో రజకులకు చెరువు కేటాయింపు

కొవ్వూరు, జనవరి 4 — పశ్చిమ గోదావరి జిల్లా ఎలూరు తాలూకా కొవ్వలి అంకాలమ్మ గుడి ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రజకుల సేవాసంఘం ప్రెసిడెంటు శ్రీ చింతనాడ మీరయ్య అధ్యక్షతన ఇటీవల సభ జరిగినది. జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ వడివూడి సూర్యనారాయణ సభను ప్రారంభించారు

విజయవాడలో పనిచేస్తున్న రజకుల సేవాసంఘం ప్రెసిడెంటు శ్రీ గజ్జెకొండబాబయ్య ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభ్యులు శ్రీ బి. జి. కె. కనకయ్య, ఎలూరు గ్రామ ప్రెసిడెంటు శ్రీ బుద్ధరపు గోపయ్య, అద్దంపురం గ్రామ ప్రెసిడెంటు దొడ్డపట్ల సంజీవులు శ్రీ కొలిచాలి పోతరాజు తదితరులు సభలో ఉపన్యసించారు.

కొవ్వలి పంచాయతీ వారు గ్రామ రజకులకు పది ఎకరాల పన్నీర్లంగల కుంట్ల చెరువు రజకులకు ప్రత్యేకంగా సర్వహక్కులతో అనుభవించడానికి ఏకగ్రీవంగా తీర్మానించినందుకు కొవ్వలి పంచాయతీ వారికి అభినందనలను తెలియ చేస్తూ తీర్మానించారు.

రాజకీయాలకు అతీతంగా కృషి

బండిపాలెంలో హరిజనులకు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ జనవరి 4 — ఇటీవల కృష్ణాజిల్లా నందిగామ నియోజకవర్గ సమితి నందిగామ పరిధిలోని బండిపాలెం హరిజనవాడలో ప్రాథమిక పాఠశాలకు సమితి అధ్యక్షులు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

నందిగామ సర్పంచ్ శ్రీ పెండేల హనుమయ్య పాఠశాలకు పాకను వేయించారు.

హరిజన బాలురు ఊరుదగర కల్వర్టు వద్ద త్రవ్వడంతో రోడ్డు పాడుచేశారు.

బహిరంగ సభకు శ్రీ మూలపా కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బండి తిరపయ్య, బి. డి. ఓ. ఎం. వి. నరసింహారావు, కె. బ్రహ్మయ్య బలి మువలయ్య సభలో ఉపన్యసించారు.

శ్రీ బొంబూరి ఆనందరామయ్య బాలబాలికలకు వెంకటలను పంచారు.

శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు హరిజనులందరు రాజకీయాలకు అతీతంగా వుండి తమ అభివృద్ధి కొరకు సమష్టిగా కృషిచేసి కోవలసినదిగా కోరారు

రెవిన్యూ శాఖలో సాధ్యపడని మరమ్మతులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, జనవరి 4 — "నా రెవిన్యూ శాఖను ఎంత మరమ్మతు చేయవలెనను మన్న సాధ్యపడటంలేదు" అని రాష్ట్ర మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మొన్న పెనమంచిపాడు సభలో చెప్పుకొచ్చారు.

"అయిదారుకోట్ల రూపాయల పెన్షన్లు పనూలు కావలెనని అంటున్నారు. అసలు ఆ పెన్షన్లేమి ఎండుకువేశారు. ఎలా వేశారు అంటే నరుడున పనూలానంచెప్పే అధికారులే కనిపించడంలేదు" అని ఆయన విమర్శించారు.

కింది అధికారులు చేసే పనులను, ప్రజాప్రతినిధులు రెవిన్యూశాఖ మూటికి మూడు పాళ్ళు సమర్థించడం మినహా ఎక్కడా సరిగా ఆలోచించి అన్యాయం జరిగినచోట అడ్డు పడకుండా వున్నారని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

దాగర్లపాడు లో జరిగిన కార్యక్రమంలో ఏ. కిట్టు డి. రెవిన్యూ అని కాకుండా మర్యాద సభ్యత లేదని కూడా మంత్రి తెలియచేశారు.

పల్లెలు:పట్టణాలు

హుజూరాబాద్: కరీంనగరం జిల్లా హుజూరాబాద్ సమితికి చెందిన కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు శ్రీ మహాన్ కుందరెడ్డి అధ్యక్షతన మల్యాల మర్రిపెల్లిగూడెం గ్రామాలలో గతనెల 20 మంది 24 వ తేదీ ఎరక్ట 51 మందికి వేసెక్టమీ ఆపరేషన్లు చేశారు.

ఖిద్దపూరు: ఇటీవల స్థానిక శివకరరాయి తమ సమితి వ్యవస్థోత్సవాన్ని జరుపుకొని పనిచేయుచుండగా ఇక్కడ ఇనిస్పెక్టర్ హోలులో జరిగిన ఈ వ్యవస్థోత్సవం సభకు శ్రీ పి. ఎస్. ప్రకాశరావు చైర్మన్‌గా వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి మాలతి రాయలోసీ శ్రీ జి. టి. హనుమంతు శ్రీ జి. బర్నా, లోకనాథం గార్లకు రజత బహుమతులను అందజేశారు.

కొవ్వూరు: స్థానిక ఆర్.టి.సి. వేతనవర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ వి. వి. కె. రావు అధ్యక్షతన మొన్న జరిగినది రాష్ట్ర గౌ అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు కార్యదర్శి శ్రీ కె. అం. వి. కె. మాజీ జిల్లా గౌ అధ్యక్షులు శ్రీ డి. వి. వి. సాంబశివరావు కార్యదర్శి శ్రీ పి. హెచ్. సోమేశ్వరరావు మాట్లాడారు స్థానిక కార్యదర్శి శ్రీ ఎం. హనుమంతులు కార్మికుల కనబడిన సమస్యలను వివరించారు

సతేనపల్లి: తాలూకా ఎన్. జి. ఓ. అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ కె. విశ్వనాథం అధ్యక్షతన ఎన్.జి.ఓ. హోమ్‌లో జరిగినది ఈ కింది వారు మారిన కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నికయారు: ప్రెసిడెంటు: శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి, వైస్-ప్రెసిడెంటు: శ్రీ కె. నారాయణరావు. సెక్రటరీ: శ్రీ గోళ్ళమూడి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలు: శ్రీ వి. రాధాకృష్ణమూర్తి, శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ వై. ఎ. ఎస్. పి. రామకృష్ణ: ట్రెజరరు: శ్రీ పి. జోజిరెడ్డి

గుడివాడ: మొన్న ఇక్కడి శ్రీ ఓరుగంటి సుబ్బారావు వసతిగృహంలో పామర్రు తాలూకా సమితి అధ్యక్షుల శ్రీమతి ఇత్తుల కామేశ్వరి మామిడిపూడి వెంకటరత్నం స్మారక సభ జరిగినది. శ్రీ మందలం కోటయ్య సభకు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు ఓరుగంటి సుబ్బారావు కరెడ్ల నరసింహం, ఉప్పులూరి నాగభూషణరావు, కోయూరి శ్రీరాములు, కోగంటి దుర్గాప్రసాదరావు ప్రభృతులు ప్రసంగించారు.

విజయవాడ: నిన్న ఇక్కడ జరిగిన నేషనల్ యూనియన్ ఆఫ్ టెలిగ్రాఫ్ ఇంజినీరింగ్ ఉద్యోగులు లైన్‌మెన్ బ్రాంచ్ తరగతి ఉద్యోగుల సమావేశం యూనియన్ విజయవాడ కేంద్రంగా ఆంధ్ర సర్కిల్ కాంగ్రెస్ ఏర్పాటుచేయడానికి నిర్ణయించింది. సర్కిల్ కాంగ్రెస్ కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికైనారు అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు డి. రాములు. ఎస్. రామలింగారెడ్డి, ఎస్. నరసింహారెడ్డి, సర్కిల్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావు సహాయ కార్యదర్శులు శ్రీ ఎస్ బాయి నందసాగరు. శ్రీ వేణు మోహనరావు కోశాధికారి శ్రీ ఆర్. మల్లారావు, ఆడిటరు శ్రీ ఎస్. ఎస్. శ్రీనివాసరావు

కోరుకొండ: స్థానిక శ్రీ ఉమా విశ్వేశ్వరస్వామికి అక్షర కుంకుమార్చనలు, అక్షరాభ్యాసాలు అమ్మవారికి శ్రీ మౌక్తిక పాదాయణ కుంకుమార్చన, ఉపనిషత్పారాయణ, మహాచండీపారాయణాలు 15 మంది ఋత్విక్కులు ఇటీవల జరిపారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ అయ్యగారి నారాయణరావు అధ్యక్షతన ఇవి జరిగాయి.

వేటపాలెం: స్థానిక పేర్నపేరియన్ క్లబ్బువారి ఆధ్వర్యాన ఆంగ్ల సాహిత్యంతో ప్రత్యేకంగా పేరొందిన విలియం వర్డ్స్‌వర్త్ జయంతి మొన్న జరిగినది. విజయవాడలో వి. ప్రముఖ్య కళాశాల పదస్కృతో పన్యాసకులు శ్రీ పేరాల భరతశర్మ అధ్యక్షత వహించారు. స్థానిక జూనియర్ కళాశాల అంగ్లోపన్యాసకులు శ్రీ బొల్లా శ్రీనివాసమూర్తి ప్రసంగించారు శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి సింహావలోకనం చేశారు. పద్యపఠనం రచయితలుగా కొమ్మి రాగాలను ఆంధ్రదేశ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. జి. కృష్ణ వివరించారు క్లబ్బు కార్యదర్శి శ్రీ వి. వి. రామచంద్రరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

శ్రీకాకుళం: ఇక్కడి ఉమారుద్ర కోటేశ్వరాలయంలో మహాకవి బిల్హణ పద్మావతీపారాయణం నిత్య కార్యక్రమంగా చేస్తున్నారు ఆ సందర్భంగా "శ్రీరామరాసేతు" శ్లోకం పారాయణ చేస్తున్నారు కోటి సంఖ్యావృత్తి మొన్నటితో ముగిసినది పీఠాధ్యక్షులు శ్రీ అమ్ముల నిత్యవ్రతం రాగవాయిచేత హరికథను చెప్పించారు. పేరంటం అన్నదానం చేశారు. రుద్రకోటీశ్వర స్వామికి కోళం చేయించారు అమ్మవారికి పహస్రనామ పూజాదికాలు చేయించారు. శ్రీమతి పీఠాపురహాలమ్మమ్మ నాయకత్వం వహించి స్త్రీలకు అన్నదానం కలుగజేశారు అరిశా పహస్రం, రామతారక పారాయణ కార్యక్రమానికి శ్రద్ధ తీసికొన్నారు.

ఆకాశవాణి

బుధవారం జనవరి 6

విజయవాడ

ఉ॥ 6.10 కొమ్మనాల సీతారామదాస్ కీర్తనలు. మురాలీ భక్త గేయాలు, మా॥ 11.45 చిత్తరంజని. 12.05 పంచాయతీ ద్వారాలకి భాగవతార్, 12.30 తబలాలపై వ్యాదులను అరికట్టే విధానం. డాక్టర్ గారి ప్రసంగం. 2.01 ఎ. జి. కోగ. విమ్మలాభాన్: పయోనిధి. సెహనాయ్ యుగళం మా॥5.30 ముద్దుపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి 6.15 లలిత సంగీతం: ఎం. కామేశ్వరరావు. 7.15 చిన్నారులకు పైరులకు వ్యవసాయాభివృద్ధి పథకాలు-ప్రసంగం. పాంద్ర వ్యవసాయం లాభదాయకమా? 9.15 పుస్తక సమీక్ష

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.15 చిత్రసీమ 7.30 హిందూస్థానీ సంగీతం, 8.30 కె. దంద్రమౌళి మా॥ 1.00 తీరు కార్యక్రమం పిల్లాపిల్లలు ఇద్దరు పని చేస్తే గృహం స్వర్గసీమ కాపోరుడు-దర్శన సా॥ 6.30 అధిక పాలకత్పత్తి సహకార సంఘాల పాత్ర-ప్రసంగం మన రాష్ట్రంలో ఉద్యానవన అభివృద్ధి కృషి ప్రసంగం. 7.15 అభిప్రాయవేదిక, 7.30 జయశంకర్, పత్తిమడ్డై ఎం. రాజా.

చిత్రసీమ 7.45 నాటక 8.15 జానప

ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్, మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్

శారీరకంగా దెబ్బతిన్న వర్గులకు పునరావాసము కొరకు పై పేర్కొన్న ఇన్‌స్టిట్యూట్ పోస్టు - గ్రాడ్యుయేట్ కోర్సు నిర్వహించుచుంది. మూడు సంవత్సరముల జనరల్ నర్సింగ్ మరియు ఇండియాలో ఏ రిజిస్టర్డ్ నర్సింగ్ కౌన్సిల్‌తో రిజిస్టరు కాబడిన లేదా విదేశాలలో దీనికి సమానమైనటువంటి నర్సింగ్ ప్రొఫెషన్ మెంబర్లకు కోర్సు ప్రారంభింపబడినది. ఇది 1.2.1971 లో ప్రారంభమై 8 నెలలు పాటు పూర్తి కాలపు కోర్సు అయివున్నది. కోర్సునకు ఫీజు వసూలు చేయబడదు.

ఇన్‌స్టిట్యూట్ హాస్టలు వసతి కలిగి లేనందున ట్రెయినీలు బొంబాయిలో భోజన, వసతి ఏర్పాట్లు వారే చూచుకోవాలి

కోర్సులో ప్రవేశము పొందిన అభ్యర్థులకు నెలకు రు. 100/-లు చొప్పున స్కాలర్‌షిప్పులు ప్రభుత్వము కాంక్షన్ చేసినది. భారత ప్రభుత్వముచే నియమింపబడిన కమిటీ స్కాలర్‌షిప్‌ల ప్రదానపు ఎన్నిక చేయును. స్కాలర్‌షిప్పులకు దరఖాస్తుచేయు ఉద్యోగములో వున్నవారు వారి యజమానుల నుండి "No-Objection" సర్టిఫికేటు తీసుకోవాలి. కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తు డైరెక్టరుకు 15.1.1971 తేదీనాటికి లేదా అలోవుగాని చేరాలి. నిర్ణీత పారములో వున్న దరఖాస్తు పారములు హాజీ అలీ పార్కు, క్లర్కిరోడ్డు, మహాలక్ష్మి, బొంబాయి-34 లోని ఇన్‌స్టిట్యూట్ నుండి పోస్టు ద్వారా లేదా ఆఫీసు వేళలో స్వయంగాను పొందవచ్చును.

davp-70/586

ఇండియన్ నేవీ పరీక్ష జులై 1971

ఇండియన్ నేవీకొరకు స్కేవల్ ఎంట్రీ కేడెట్స్ ఎన్నికకొరకు 8.7.1971 నుండి అల్లాహాబాద్, బోపాల్, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, పాటియాలా, షిల్లాంగ్ మరియు త్రివేంద్రంలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఒక పరీక్ష నిర్వహిస్తుంది.

అర్హత : ఈ పరీక్షకు అవివాహితులైన పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి.

వయోపరిమితి : అభ్యర్థులు 2-1-1952 ముందుగాని 1-1-55 తర్వాతగాని జన్మించి వుండరాదు. ఈ వయోపరిమితి ఎట్టి సందర్భాలలోను సడలింపబడదు.

కనీస విద్యార్హతలు : ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైనది (ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన పరీక్షకు హాజరై సమీప లేదా హాజరు కావలసివున్నవారి నుండి వచ్చు దరఖాస్తులు తాత్కాలికముగా అంగీకరింపబడును.

మెడికల్ : ప్రాథమికంగా అర్హత పొందిన అభ్యర్థులు సర్వీసెస్ సెలక్షన్ బోర్డు ముందు ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

దరఖాస్తు పారములు మరి పూర్తి సమాచారమునకు రు. 1/- మనిఆర్డరు ద్వారాగాని లేక కమిషన్ ఆఫీసులో కౌంటరువద్ద నగదు చెల్లించిగాని పత్రికలు, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్, ధోల్పూర్ హౌస్, న్యూఢిల్లీ వారి నుండి పొందవచ్చును. అభ్యర్థులు మనిఆర్డరు కూపనులపై, ఇండియన్ నేవీ పరీక్ష-జులై 1971 అనియు, వారిపేరు, పూర్తిపోస్టలు చిరునామా పెద్దక్షరాలతో వ్రాయవలయును. పోస్టలు ఆర్డరులు లేదా చెక్కులు లేదా కరెన్సీ నోట్లు అంగీకరింపబడవు. దరఖాస్తు పారములు, పూర్తి వివరములు బోర్డుల నోటీసు బోర్డులు మరియు ఉచితముగా కూడ పొందవచ్చును.

గడువుతేదీ : పూర్తిచేసిన దరఖాస్తులు యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు 15.2.1971 నాటికి చేరాలి. (విదేశాలలోవున్న మరియు అండమాన్ అండ్ నికోబార్ అక్కడివారు, మిజిరాయ్ మరియు అమినిదీవి బలాంధులలో నివసించు అభ్యర్థులకు 1.3.1971 తుదిగడువు)

davp 70/543

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

హైదరాబాద్‌నుంచి ఢిల్లీ తిరిగివెడుతున్న ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్‌ను పుష్పమాలాలంకృతుని చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

దులీప్ ట్రోఫీ సెమీఫైనల్స్

మొదటి ఇన్నింగ్స్‌లో సౌత్‌జోన్ ఆధిక్యత

బౌలింగ్‌లో అబిద్ ఆలీ అద్భుత ప్రతిభ

బొంబాయి, జనవరి 4—

పశ్చిమ మండలం జట్టుపై మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత సంపాదించడం ద్వారా దక్షిణమండలం జట్టు దులీప్ ట్రోఫీ ఫైనల్స్ చేరడానికి దారి సుగమం చేసుకొన్నది.

నేటి ఉదయం లంచ్‌వేళకు అయిదు నిమిషాలు ముందుగా పశ్చిమ మండలం జట్టు ఇదివరకు ఎన్నడూ ఎరగనంత తక్కువ స్కోరుకు ఆలౌటయిపోయింది. 186 పరుగులకు పశ్చిమ మండలం జట్టు ఆలౌట్ అయింది.

మొదటి ఇన్నింగ్స్‌లో 185 పరుగుల ఆధిక్యత సంపాదించినప్పటికి దక్షిణ మండలం జట్టు వ్యర్థులను పాలోఆన్ చేయాలకుండా రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి లంచ్‌వేళకు వికెట్నష్టం లేకుండా 15 పరుగులు చేశారు.

దక్షిణ మండలం ఈ మ్యాచిలో విజయం పొందితే ఆ మండల బ్యాట్స్‌మన్‌గా జయంతిలాల్‌కు బౌలర్‌గా అబిద్ ఆలీకి దక్కుతుంది. జయంతిలాల్ 134 పరుగులుచేసి తమ జట్టు పెద్ద స్కోరు చేయడానికి తోడ్పడితే అబిద్ ఆలీ 61 పరుగులకే అయిదు వికెట్లు తీసుకొనడంద్వారా పశ్చిమ మండలం బ్యాటింగ్ శక్తిని సమర్థవంతంగా చేసి వారు 186 పరుగులకే ఆలౌట్ కావడానికి కారకుడయాడు.

ఆటలో జయసింహ 1 2 ఓవర్లలో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా రెండు వికెట్లు తీసుకొన్నాడు.

స్కోరు వివరాలు:

దక్షిణ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్ 371

పశ్చిమ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్: గుప్తే బి. అబిద్ ఆలీ

మెహతా బి. అబిద్ ఆలీ	1
మన్‌కడ్ బి. అబిద్ ఆలీ బి. గోవిందరాజ్	1
బోర్డే బి. అబిద్ ఆలీ బి గోవిందరాజ్	41
పర్దేశాయి, బి. వెంకటరాఘవ బి. అబిద్ ఆలీ	22
బోల్కార్ బి విశ్వనాథ్ బి అబిద్ ఆలీ	14
కపిల్కార్ బి. అబిద్ ఆలీ	31
టర్బోషి బి కుమార్	18
ఉదాజోష్ బి. జైసింహ	25
పటేల్ (నాటౌట్)	22
హజియా బి. జైసింహ	0
ఎక్స్‌ట్రాస్	3
మొత్తం	186

బౌలింగ్ వివరాలు:

అబిద్ ఆలీ 23 5.65.5

గోవిందరాజ్ 15.3.58.2

జైసింహ 1 21.0.2

ఇంటర్ యూనివర్శిటీ మహిళల బాల్ బ్యాడ్మింటన్ పైటిల్

అన్నామలై నగర్, జనవరి 4— అఖిలభారత ఇంటర్ యూనివర్శిటీ మహిళల బాల్ బ్యాడ్మింటన్ పైటిల్‌ను బెంగుళూరు జట్టు కైవసం చేసుకున్నది. వీరు ఫైనల్ మ్యాచ్‌లో మైసూరు జట్టును 29.27 స్కోరుతో ఓడించారు.

మొదటి గేమ్‌లో బెంగుళూరుజట్టు శారదా రేఖ, పార్వతి, వెంటర్, ప్లేయర్స్ ప్రతిభావంతంగా ఆడారు.

ప్రజల అసంతృప్తినుంచి తప్పించుకొనడానికే మధ్యంతరం ఎన్నికలు

—శ్రీ బాజ్‌పాయ్ వివరణ

అంబాలా, జనవరి 4—

వచ్చే సంవత్సరపు కేంద్ర బడ్జెట్టులో విధించే అధిక పన్నులవల్ల ప్రజల అసంతృప్తినుంచి తప్పించుకొనడానికే అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యంతరం ఎన్నికలకు నిర్ణయించిందని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

కేంద్రం విధించ సంకల్పించిన అత్యధిక పన్నులవల్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడగలదని దీని దుష్ప్రభావం 1972 జనరల్ ఎన్నికలలో తప్పనిసరిగా వ్యక్తం కాగలదని భయపడినందువల్లనే శ్రీమతి గాంధి మధ్యంతరం ఎన్నికలు జరపాలని నిర్ణయించిందని ఆయన అన్నారు.

ఈ సారి అధికపన్నులు లేకుండ తప్పని స్థితిలో ప్రభుత్వం వున్నదని ఆయన అన్నారు.

ఇక్కడి అత్యధిక సంఖ్యాకులు హర్యానా అనే ఒక ప్రాంతంగా ఏర్పడి పంజాబ్ నుండి స్వాతంత్ర్యానంతరం గత 23 ఏళ్ళ కాలంలో దేశ పురోగతిని సాధించడంలో అధికారకాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నియంతృత్వ ధోరణులను అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు.

దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలోను, పేదరికాన్ని నిర్మూలించడంలోను, ధరల పెరుగుదలను అరికట్టడంలోను ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆయన అన్నారు. లాభదాయకం కాని పరిశ్రమలపై కోట్లాది రూపాయలు గంగపాలు చేశారని ఆయన ఏమార్చించారు.

కమ్యూనిస్టులతోను, మార్క్సిస్టులతోను శ్రీమతి గాంధి చేతులు కలుపుతున్నారని ఆయన గర్హించారు.

మేలూరులో తొమ్మిదిరోజులపాటు నిర్వహించిన పేద చిరిత్రా శిబిరంలో నాలుగు వందల ఇళ్ళపట్టాలు అయిదు ఆపరేషన్లు చేసి పట్టా మదురై వార్త.

టేబుల్ టెన్నిస్ రెండవ టెస్టులో జపాన్ గెలుపు

గౌహతి, జనవరి 4— ఇక్కడ జరిగిన రెండవ టేబుల్ టెన్నిస్ టెస్టు మ్యాచిలో ప్రసంగ విశేషమైన జపాన్ జట్టు భారత జట్టును 5-1 స్కోరుతో ఓడించింది.

జపాన్ జట్టుతో భారత ప్లేయర్స్ ఏమాత్రం పరిణతిగలిగిపోయారు.

సర్వీసింగులో జపాన్ ప్లేయర్స్ అద్భుత నైపుణ్యం చూపించారు. భారతీయుల డిఫెన్సును వారు ఛిన్నాభిన్నం చేశారు.

బాస్కెట్‌బాల్ మహిళల చాంపియన్స్‌గా బెంగాల్ జట్టు

ఆగ్రా, జనవరి 4— జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో మహిళల పైనల్స్‌లో పశ్చిమ బెంగాల్ జట్టు విజయం సాధించింది.

వీరు 58-47 స్కోరుతో మహారాష్ట్ర జట్టును ఓడించి, ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నది.

ఆట అర్ధభాగం పూర్తిఅయేసరికి వీరు 25.17 ఆధిక్యత సంపాదించారు.

ఆట ఇంకా రెండు నిమిషాలకు ముగుస్తుందనగా బెంగాల్ అధిక్యతను 48.47 కు తగ్గించిన మహారాష్ట్ర జట్టు విజయావకాశాలను చేజిక్కించుకుంటుందేమోనన్న అనుమానాన్ని కలిగించింది.

అయితే బెంగాల్ జట్టు తిరిగి నిర్మించి ఆధిక్యత తగ్గకుండా ఆడి ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నది.

టెన్నిస్ పోటీలు

త్రివేంద్రం, జనవరి 4— అఖిలభారత హార్డ్‌కోర్టు టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలో డబుల్స్ మ్యాచిలో ఢిల్లీకి చెందిన ఇ. రామ్, నరేంద్రసింగ్ ఛాంపియన్ షిప్ సాధించారు. అనారోగ్యంవల్ల ఆనంద్, విజయ్ అమృతరాజ్‌లు ఆడకపోవడంతో ఫైనల్ మ్యాచ్ జరగకుండానే బలరామ్, నరేంద్రసింగ్‌లను ఛాంపియన్స్‌గా నిర్ణయించడం జరిగింది.

అదేవిధంగా సింగిల్స్ మ్యాచిలో కూడా విజయ్, అమృతరాజ్ పాలొనలేకపోవడం వల్ల మద్రాసుకు చెందిన రోయప్పకి జూనియర్ సింగిల్స్ పైటిల్ ఇచ్చారు.

గౌరవ మిశ్రాకు టెన్నిస్ సింగిల్స్ పైటిల్

త్రివేంద్రం, జనవరి 4— ఇక్కడ జరిగిన 18 వ అఖిలభారత హార్డ్‌కోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో పురుషుల సింగిల్స్ పైటిల్‌ను ఢిల్లీకి చెందిన శ్రీ గౌరవమిశ్రా సాధించాడు.

నిన్న సాయంత్రం ఫైనల్ మ్యాచ్‌లో పెద్దఆట దాటక నిలిపివేసేసరి ఆటను నేటి ఉదయం కొనసాగించి మిశ్రా మద్రాసుకు చెందిన ఆనంద్ అమృతరాజ్‌ను ఓడించాడు.

స్కోరు 2 6. 6-3. 7-5 10 12 6-4.

వెనిజుడీస్ పర్యటనకు ఇంజనీర్‌ను ఎన్నిక చేస్తారా?

బొంబాయి, జనవరి 4— వెనిజుడీస్‌లో పర్యటించే భారత జట్టులో ఆడడానికి ఎవరికి కీపర్ ఫరూక్ ఇంజనీర్‌ను ఎన్నిక చేసే విషయమై బోర్డు పరిశీలించ గలదని తెలుస్తున్నది.

జాతీయ టోర్నమెంట్సులో పాల్గొనకుండా విదేశాలలో ఆడుతున్న క్రికెటర్లను పర్యటనకు ఎన్నిక చేయరాదని బోర్డులో గత చేసిన తీర్మానాన్ని ఇంజనీర్ విషయంలో పునః పరిశీలించాలని బోర్డు అధ్యక్షులు శ్రీ ఎ. ఎన్. ఘోష్ సూచించారు. ఇంజనీర్ తనకు తానుగా స్వదేశంలో ఆడడానికి తిరిగి రావడం దృష్ట్యా ఈ పరిశీలన అవసరమని ఆయన చెప్పారు.

కేంద్ర కార్మిక మంత్రి కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 4— కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి సంజీవయ్య ఈ ఏటి ఎన్నికలకు తేదీన ఢిల్లీలో బయలుదేరి హైదరాబాద్ వస్తారు.

తొమ్మిదవ తేదీన విజయవాడ చేరుకుంటారు. విజయవాడలో పదవ తేదీన బయలుదేరి మదిలిపట్నం వెళతారు.

11 వ తేదీన బందరునుంచి విజయవాడ వస్తారు. విజయవాడలో ఆరోజున బయలుదేరి హైదరాబాద్ మీదుగా ఢిల్లీ వెళతారు.

మైసూరు ప్రభుత్వం అడవుల పెంపకం అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడానికి నిశ్చయించినట్టు బెంగుళూరు వార్త.

హజారీబాగ్ జిల్లాలో తీవ్రమైన చలిగాలులు

హజారీబాగ్, జనవరి 4 — బీహార్‌లోని హజారీబాగ్ జిల్లాలో తీవ్రమైన చలిగాలుల వలన ఇంతవరకు 24 మంది మరణించారు. 50 ఎకరాలకూడా దగ్ధమైపోయాయి.

ఎయిర్ దాలపీడ (ట్రాన్సిస్టర్)



4 బాండ్ అల్‌వేవ్‌లు బాండ్ స్పెక్ట్రమ్‌లో (ట్రాన్సిస్టర్ రేడియో) నెలసరి 5 ఎయిర్ దాలలో లభించును. (దయచేసి పట్టణానికి వంపులేరు).

PRIME TRADERS (AJ)
8833, MULTANI DHANDA, N. DELHI-55

అభిమానులందరికి సంక్రాంతి శుభాకాంక్షలతో

శ్రీ పద్మాలయ్ సాహిత్య పదావళి నెం. 1
(రిజిష్టర్డు)
కీ సొల్యూషన్

1) అనాదరుడు 2) వినాశానికి 3) మితం 4) భార్య 5) దర్శనము 6) శిల్పకళానైపుణ్యము

రాష్ట్రమంతటా మా పదావళికి ఎజంట్లు కావలెను. నెం. 2 ఎంట్రీ పారములు, వివరములకు వ్రాయండి నెం. 2 పదావళి మరింపు తేదీ : 19-1-71

శ్రీ పద్మాలయ్ సాహిత్య పదావళి నెం. 2 (రిజిష్టర్డు)
సాతులూరు P.O. గుంటూరు జిల్లా.



డా॥ యన్. లక్ష్మీపతి అమెరికా ప్రయాణం

డా॥ యన్. లక్ష్మీపతిగారు 30-12-1970వ తేదీన మదరాసు నుండి అమెరికాకు పయనమేశారు. ఈసందర్భంలో ఎందరో మిత్రులు విమానాశ్రయంలో అపూర్వంగా వీడ్కోలు ఇచ్చారు.

మనవి

అనివార్య కారణాలవలన "ఆంధ్రజ్యోతి" సచిత్ర వార పత్రిక 15-1-71 సంక్రాంతి ప్రత్యేక సంచిక కొంచెం ఆలస్యంగా వెలువడుతుందని మనవి. పాఠకులు, ఏజెంట్లకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము

మేనేజర్,
"ఆంధ్రజ్యోతి".

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ జుడికేచర్ హైకోర్టునందు

A. S. No. 511 of 1968 Against
O. S. No. 48 of 1958
తెనాలి సబ్‌కోర్టు పైటుపై

Between

తుమ్మల తిరుమలరావు — వాది మరియు
జాస్తి లీలాకుమారి మరి 24 మంది ఇతరులు— ప్రతివాదులు

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, కూచిపూడి వాస్తవ్యుడు త్రిపురనేని సుబ్బయ్య కుమారుడు శ్రీ త్రిపురనేని కోటయ్యకు

మీ పేరుతో అనేక సమనులు జారీ చేసినప్పటికీ సర్వ్ కాకుండా తిరిగి వచ్చినందువల్లను, ఈ నోటీసు జారీ అయిన వెనువెంటనే పై అప్పీలు వాయిదా వేయబడినదని తెలియపర్చడమైనది. మీరు స్వయంగాగాని లేదా అడ్వకేటుద్వారా పోమవారం 25-1-1971 తేదీన హాజరుకావలసినది. హాజరుకాని చో అప్పీలు ఎక్స్‌పార్టీగా నిర్ణయించబడును.

బై ఆర్డర్
(ఐ. బాలయ్య, వాది తరపు అడ్వకేటు)

KIRON



కేవలం 5 పైసలతో మీ కుటుంబాన్ని పరిమితం చేసుకునే శక్తిని మీరు పొందవచ్చు!

నిరోధ్ వాడండి

కుటుంబ నియంత్రణకోసం మేలిరకం రబ్బరు తొడుగు 15 పైసలకు 3

ప్రభుత్వ సబ్సిడీ ద్వారా తక్కువ ధర

కాన్పుకీ కాన్పుకీ మధ్య తగినంత ఎడం వుండేటట్టు చేసేందుకు

యిప్పుడు, బిడ్డలు యాదృచ్ఛికంగా కాక కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్టు చేసుకోవచ్చు. మీరు కోరుకున్నప్పుడు మాత్రమే మీకు బిడ్డ పుట్టేటట్టు చేసుకునే శక్తిని మీకు నిరోధ్ యిస్తుంది.

మాతా శిశువుల ఆరోగ్యం కోసం

బిడ్డ సక్రమంగా పెరగాలంటే బిడ్డను మొదట మూడు, నాలుగు సంవత్సరాల్లోనూ ప్రత్యేక జాగ్రత్తతో పెంచాలని డాక్టర్లు చెబుతున్నారు. అంతేకాక, శిశువు ప్రసవించిన తర్వాత తల్లి చక్కగా కోలుకుని తిరిగి ఆరోగ్యం పొందేందుకు కొంతకాలం పట్టుంది. నిరోధ్‌ను వుపయోగించటం ద్వారా మీరు సులభంగా మీ తర్వాత బిడ్డ పుట్టటాన్ని వాయిదా వేసుకోవచ్చు.

నిరోధ్ (కండోమ్) అన్నది సంతాన నిరోధం కోసం పురుషులు వుపయోగించేందుకు మేలు రకం రబ్బరుతో తయారు చేసిన ఒక సాధనం. ఈ రబ్బరు తొడుగును వుపయోగించటం చాలా సులభం. సురక్షితం కూడా. వుపయోగించే వారి ఆరోగ్యానికి దానివల్ల ఏవిధంగానూ ప్రమాదం వుండదు. అందుచేతనే నిరోధ్‌ను ప్రపంచ మంతటా వుపయోగిస్తున్నారు. నిరోధ్ అన్ని రోజుల్లో లభిస్తుంది:

కిరాణాదుకాణాలు, స్టోర్లు, మందులషాపులు, జనరల్ మర్చెంట్సు, కిళ్లీ కొట్లు మొదలైన చోటులన్నిటిలోనూ నిరోధ్‌ను విక్రయిస్తారు.

తయా 70/16



గ్రోమోర్ ఎరువుల వాడకం ద్వారా, మీ భూముల సారం పెంచాలని, మీకు సిరిసంపదలు చేకూర్చాలని వచ్చాను!

చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం— గ్రోమోర్

పేరుగన్న గ్రోమోర్ ఎరువులను తయారుచేసే కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారి అభ్యర్థిని నేను. నేనూ రైతునే అవటం వల్ల, మనలాంటి రైతులందరూ బాగుండాలని నా కోరిక!

మీరుపండే పైరు ఏదైనా—వరి, చెరకు, మిర్చి, లేక ఏ పైరైనా సరే—అన్నిరకాల పైర్లకు మా గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు అనువైనవి.

మర్చిపోకండి సుమీ! గ్రోమోర్ ఎరువుల వాడకం, నాతో పరిచయం, ఎల్లప్పుడూ మీ మంచికే!

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లి.

AIYARS-CF. 160 TL

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-2
Editor : Narla Venkateswara Rao